# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 113 శుక్రవారం 16 జూన్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# 209 గ్రామాలకు 4జీ సేవలు

**విజయవాడ**




ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల గ్రామాలు సైతం ఇక పూర్తిస్థాయి టెక్నాలజీని అందిపుచ్చుకోనున్నాయి. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు 4జీ సేవలు, ఒకేసారి 100 జియో టవర్నర్లు అందుబాటులోకి వచ్చాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గురువారం నాడు క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. 209 మారుమూల ప్రాంతాలగ్రామాలకు 4జీ సేవలు అందనున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 85 టవర్లు, పార్వతీపురం మన్యం జిల్లాలో 10 టవర్లు, అన్నమయ్య జిల్లాలో 3 టవర్లు, వైఎస్ఆర్ జిల్లాలో 2 టవర్లను ప్రారంభించిన సీఎం. టవర్లను ఏర్పాటు చేసిన రిలయెన్స్ సంస్థ. భవిష్యత్తులో 5జీ సేవలను అప్‌గ్రేడ్ చేయనుంది జియో. టవర్లు ఏర్పాటు కారణంగా మారుమూల ప్రాంతాల్లో మరింతగా మెరుగుపడనున్నాయి ప్రభుత్వ సేవలు. ఆయా గ్రామాల్లోని గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్స్, ప్రభుత్వ పాఠశాలలు అన్నింటికీ మరింత కనెక్టివిటీ, మెరుగైన నాణ్యతతో ఇంటర్నెట్ సేవలు అందనున్నాయి. ఈ చర్యల ద్వారా విద్యార్థులకు ఇ-లెర్నింగ్ సదుపాయం అందుబాటులోకి వస్తుంది. మెరుగైన ఆరోగ్య సేవలు, ఆర్థికంగానూ ఆయా ప్రాంతాలకు మరింత లబ్ధి చేకూరనుంది.రాష్ట్రంలో సెల్ సర్వీసులు లేని 5,459 ఆవాసాలకు సేవలు అందించేందుకు రాష్ట్ర

02

# 9 రాష్ట్రాలకు బిపర్‌జోయ్ అలెర్ట్

**ముంబై :**




బిపర్‌జోయ్ తుఫాన్ దెబ్బకు అరేబియా సముద్రం అల్లకల్లోలంగా మారింది. భీకర తుఫాన్ తో గుజరాత్ వణికిపోతోంది. ఈ విపత్తుతో ద్వారాకా, సోమనాథ్ ఆలయాలను మూసివేశారు. ద్వారకా ఆలయ ప్రాంతమంతా నిర్మానుష్యంగా మారింది. కచ్ జిల్లా జఖావు రేవు సమీపంలో తుఫాన్ కేంద్రీకృతం అయింది. తీవ్రరూపం దాల్చిన బిపర్‌జోయ్ దాటికి ముంబై సముద్రం అంతా అల్లకల్లోలలంగా ఉంది. సముద్రం నుంచి నీరు బయటకు పొర్లి వస్తోంది. తీవ్రమైన ఈదురుగాలులతో అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. వాతావరణ శాఖ ఊహించినట్లుగానే తుఫాన్ తీవ్రతరం అయింది. కచ్ వైపు బిపర్‌జోయ్ తుఫాన్ దూసుకువస్తుండటంతో 9 రాష్ట్రాలకు రెడ్ అలర్ట్ జారీచేశారు. బిపర్‌జోయ్ తుఫాన్ కచ్ తీరం వైపు దూసుకొస్తుందని.. ఇది బీభత్సం సృష్టించే అవకాశముందని అధికారులు తెలిపారు. తుఫాన్ కారణంగా గుజరాత్ అల్లకల్లోలంగా మారింది. సాయంత్రం 4నుంచి 8గంటల మధ్య బిపర్‌జోయ్ తీరం దాటే అవకాశముంది. తీరం దాటే సమయంలో గంటకు 150 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరిస్తున్నారు. తుఫాన్ ఊహించని రీతిలో ఉంటే దానికి తగ్గ సహాయక కార్యక్రమాలకు సిద్ధంగా ఉండాలని త్రివిధ దళాలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆదేశించారు.
మరోవైపు సిబ్బంది సన్నద్ధతపై గుజరాత్ సీఎం భూపేంద్ర

02



## హైదరాబాద్ కు రాష్ట్రపతి

**హైదరాబాద్:**

7వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ పర్యటనకు రానున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది.దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ టూర్ ఖరారైంది. ఈ నెల 17న హైదరాబాద్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో నిర్వహించనున్న కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ (సీజీపీ)కు ముఖ్యఅతిథిగా హాదరుకానున్నారు. ఈ మేరకు డిఫెన్స్ విభాగం ఒక ప్రకటనలో వివరాలను తెలిపింది. దుండిగల్‌లోని అకాడమీలో జరగనున్న ఈ పరేడ్‌కు సంబంధించి వివిధ శాఖలకు చెందిన ఫ్లైట్ క్యాడెట్లకు ప్రీ కమిషనింగ్ ట్రైనింగ్ ఇప్పటికే పూర్తైనట్లు ప్రకటించింది.పరేడ్ కార్యక్రమం తర్వాత... శిక్షణలో ప్రతిభ చూపిన క్యాడెట్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ర్యాంకులు, అవార్డులు అందజేయనున్నారు. ఇండియన్ నేవీ, ఇండియన్ కోస్ట్‌గార్డు, వైమానిక దళ క్యాడెట్లు, మన దేశంతో స్నేహపూర్వకంగా ఉండే సరిహద్దు దేశాలకు చెందిన క్యాడెట్లకు 'వింగ్స్', 'బ్రెవెట్స్'ను రాష్ట్రపతి ప్రదానం చేస్తారని అధికారులు తెలిపారు.

# రెండవ రోజు కుప్పంలో చంద్రబాబు పర్యటన



**కుప్పం**

కుప్పంలో రెండవరోజు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటన గురువారం కొనసాగింది. అయన కాంగ్రెస్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. సురేష్, అతని అనుచరులు టీడీపీలో చేరారు. వైసీపీ, కాంగ్రెస్ నుంచి వందలాది మంది కార్యకర్తలు టీడీపీలో చేరారు.
తరువాత చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పెట్టినప్పటి నుంచి కుప్పంలో టీడీపీ జెండా ఎగురుతూనే ఉంది. నియోజకవర్గం అభివృద్ధి కావాలన్నా, మన పిల్లలు భవిష్యత్ బాగుండాలి అన్నా టీడీపీనే గెలవాలి. నేడు పార్టీ లో చేరుతున్న వారిని మనస్పూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నా.అందరూ కలిసి వచ్చే ఎన్నికల్లో కుప్పంలో లక్ష మెజార్టీ దిశగా పనిచేయాలి. రాష్ట్రంలో కుప్పం నియోజకర్గం అంటే ఒక గౌరవం ఉంది. సురేష్ తండ్రి దొరస్వామి నేను ఒకే సారి ఎమ్మెల్యేలయ్యాం. సంపద సృష్టించటం ఆ సంపదను పేదలకు పంచడం తెలిసిన పార్టీ

02

# గులాబి నేతకు ఘన స్వాగతం

**నాగ్ పూర్**





పార్టీ అధినేత సీఎం కేసీఆర్ రాక నేపథ్యంలో నాగ్పూర్ పట్టణం మొత్తం గులాబీ మయమైంది. ఎక్కడ చూసిన సీఎం కేసీఆర్ చిత్రంతో కూడిన 'అబ్ కీ బార్.. కిసాన్ సర్కార్' హోర్డింగ్లు, స్వాగతోరణాలు దర్శనమిస్తున్నాయి. నాగ్ పూర్ పట్టణమంతా బీఆర్ఎస్ ఫ్లెక్సీలు, హోర్డింగ్లు, జెండాలతో ఉత్సాహపూరిత వాతావరణం కనిపిస్తున్నది.
నాగ్ పూర్ లోని గాంధీబాగ్లో నిర్మించిన

02

# బ్రిజ్ భూషణ్ పై 1000 పేజీల చార్జీషీటు

**న్యూఢిల్లీ :**



గత కొన్నినెలలుగా రెజ్లర్లు చేస్తున్న ఆందోళనల్లో భాగంగా కీలక పరిణామం చోటు చేసుకుంది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్.. తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడన్న ఆరోపణలతో నమోదైన కేసులో.. ఎట్టకేలకు ఢిల్లీ పోలీసులు వెయ్యి పేజీల భారీ ఛార్జిషీట్‌ను కోర్టుకు సమర్పించారు. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై నమోదైన కేసుల్లో రెండు బెయిలబుల్ నేరాలతోపాటు మరో నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద అభియోగాలు నమోదు చేశారు.అయితే ఈ లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్‌భూషణ్‌కు పోక్సో కేసులో ఢిల్లీ పోలీసులు క్లీన్ చీట్ ఇచ్చారు. లైంగిక వేధింపుల ఆరోపణలు చేస్తున్న ఏడుగురు రెజ్లర్లలో ఒకరు మైనర్ అని.. ఆమెపైనా

02

# ప్రతి సమస్యపై లోతైన అధ్యయనం

**పితాపురం**




క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకుంటే సమస్య మూలాలు అర్థమవుతాయి. దానిని నిపుణులు, సామాజికవేత్తలతో చర్చిస్తే పరిష్కార మార్గాలు కనిపిస్తాయి. జనసేన వారాహి విజయ యాత్రలో భాగంగా కేవలం బహిరంగ సభలకే పరిమితం కాకుండా ఆయా నియోజకవర్గాల్లో నెలకొని ఉన్న పరిస్థితిని స్వయంగా తెలుసుకుని, లోతైన అధ్యాయనం చేసే కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు.
వైసీపీ ప్రభుత్వ హయాంలో రంగాలు వారీగా నెలకొని

02

# 209 గ్రామాలకు 4జీ సేవలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం విశేష కృషి చేసింది. మొబైల్, ఇంటర్నెట్ సర్వీసులు ద్వార మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు వారి ముంగిటకే సేవలు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. దీంట్లో భాగంగా యూనివర్సిల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్ (యూఎస్ఓఎఫ్) ద్వారా సెల్‌టవర్ల ఏర్పాటు కార్యక్రమాన్ని చేపట్టింది ప్రభుత్వం.ప్రస్తుతం ఏర్పాటు చేసిన సెల్ టవర్ల పరిధిలో 150 ఎంబీపీఎస్ డౌన్లోడ్, 50 ఎంబీపీఎస్ అప్‌లోడ్ చేసుకునేందుకు ఇప్పుడు అవకాశం ఏర్పడుతుంది. కేంద్ర ప్రభుత్వంలోని సంబంధిత శాఖలతో సంయమనం చేసుకుని, సెల్‌టవర్ల ఏర్పాటు కార్యక్రమాన్ని వేగవంతం చేసింది రాష్ట్ర ప్రభుత్వం. అవరసమైన మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసిన ప్రభుత్వం.. ఈ మొత్తం ప్రాజెక్టు కింద కొత్తగా 2,849 ప్రాంతాల్లో టవర్లు ఏర్పాటు చేసింది. ఇందుకోసం ఇప్పటికే 2,463 చోట్ల స్థలాలు అప్పగించింది రాష్ట్ర ప్రభుత్వం.ఈ సందర్భంగా ప్రసంగించిన సీఎం జగన్.. రాష్ట్రంలో ఇంటర్నెట్ సేవలు అందించేందుకు సహకరించిన కంద్ర ప్రభుత్వం, జియో, ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్ సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. డిసెంబరు నాటికి రాష్ట్రంలో సెల్ సర్వీసులు లేని ఆవాసాలకు ఇంటర్నెట్ కనెక్టివిటీతో పాటు పెద్ద ఎత్తున మార్పులు రానున్నాయన్నారు సీఎం జగన్. అన్ని సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్స్, స్కూళ్లకూ ఇంటర్నెట్ కనెక్షన్ లభిస్తుందని, రేషన్ పంపిణీ, ఇ?క్రాప్ బుకింగ్ కూడా సులబ ˆమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తు?న్న సంక్షేమ పథకాలను అత్యంత పారదర్శ కంగా, లంచాలకు, వివక్షకు తావు లేకుండా అందించగలుగుతున్నామని పేర్కొన్నారు సీఎం జగన్.

# రెండవ రోజు కుప్పంలో చంద్రబాబు పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

టీడీపీ . రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇళ్ల నిర్మాణం, జనతా వస్త్రాలు వంటి సంక్షేమం పథకాలకు నాంది పలికిన పార్టీ టీడీపీ . ఐటీనీ అందిపుచ్చుకుని సంపద సృష్టించాం. వైసీపీ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేశారు. నీతి నిజాయితీకి మారు పేరు కుప్పం ప్రజలు, నేడు ఇక్కడ రౌడీలు పేట్రేగిపోతున్నారు, నా దగ్గర మీ రౌడీయిజం చెల్లదు. తీవ్ర వాదులపై పోరాడిన పార్టీ, రౌడీలను తుదముట్టించిన పార్టీ టీడీపీ. కుప్పంలో వైసీపీ గూండాలు బహిరంగా ఒక వ్యక్తిపై దాడులు చేయటం ఓ వీడిమోలో చూసి చలించిపోయా, అసలు వీళ్లు మనుషులా రాక్షసులా? పేదలను ధనికుల్ని చేసే బాధ్యత తీసుకుంటాం. నాడు దీపం పథకం గ్యాస్ సిలిండర్ లు ఇచ్చాం . కాలేజీ సీట్లలో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చి మగవారితో సమానంగా ప్రోత్సహించామని అన్నారు. ఆడబిడ్డల్ని మహాశక్తిగా రూపొందిచేందుకు మహాశక్తి పథకం తెచ్చాం. ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. 18- నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ. 1500 ఇస్తాం. ఇంట్లో ఎంతమంది చదువకునే పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద ఏడాదికి రూ. 15 వేలిస్తాం. యువతకు రూ. 3 వేల నిరుద్యోగ భృతి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం.
రైతులకు ఏడాదికి రూ. 20 వేలు అందజేస్తాం. బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తాం. కుళాయి ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తామని అన్నారు.

# గులాబీ నేతకు ఘన స్వాగతం

(మొదటిపేజీ తరువాయి)

మహారాష్ట్ర బీఆర్ఎస్ భవన్ను సర్వాంగ సుందరంగా తయారై ప్రారంభానికి సిద్ధమయింది. సీఎం కేసీఆర్ రాకను ఆహ్వానిస్తూ వేలాదిగా నాగ్ పూర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు ఇప్పటికే చేరుకున్నాయి. అబ్ కి బార్ కిసాన్ సర్కార్ నినాదాలతో ఎయిర్ పోర్ట్ పరిసరాలు హోరెత్తుతున్నాయి. కేసీఆర్ ఆగే బఢో హం తుమ్హారే సాథ్ హై " అంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేసారు.

# బ్రిజ్ భూషణ్ పై 1000 పేజీల చార్జిషీటు

(మొదటిపేజీ తరువాయి)

బ్రిజ్ భూషణ్ వేధింపులకు పాల్పడ్డాడని ఆ మైనర్ తండ్రి మొదట ఫిర్యాదు చేయడంతో ఏప్రిన్ 28 న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీంతో బ్రిజ్ భూషణ్‌పై పోక్సో చట్టం కింద కూడా కేసు పెట్టారు. అయితే తర్వాత ఆమె మైనర్ కాదని.. ఆమె తండ్రి తన కేసును వెనక్కి తీసుకున్నారు. దీంతో ఆయనపై పోక్సో కేసును కొట్టివేయాలని కోరుతూ పాటియాలా హౌస్ కోర్టుకు 500 పేజీల నివేదికను ఢిల్లీ పోలీసులు సమర్పించారు. దీనిపై జులై 4 వ తేదీన కోర్టులో విచారణ జరగనుంది.రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్‌గా ఉన్న బ్రిజ్ భూషణ్.. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని గత కొన్ని నెలలుగా అగ్రశ్రేణి రెజ్లర్లు తీవ్ర ఆందోళనలు చేపట్టారు. ఇందులో భాగంగానే ఏడుగురు మహిళా రెజర్లు బ్రిజ్‌భూషణ్‌పై ఢిల్లీలోని కన్నాట్ ప్యాలెస్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆరుగురు మహిళా రెజర్లతో ఏప్రిల్‌లో తొలి ఎఫ్ఐఆర్ నమోదైంది. మరో రెజ్లర్ మైనర్ అని.. ఆమె పైన కూడా బ్రిజ్‌భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆమె తండ్రి ఫిర్యాదు చేయడంతో ఏప్రిల్ 28 న రెండో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఆ తర్వాత ఆమె మైనర్ కాదని తర్వాత తండ్రి వెల్లడించాడు. దీంతో పోక్సో కేసును తొలగించాలని కోరుతూ ఢిల్లీ పోలీసులు కోర్టుకు నివేదిక సమర్పించారు.ఇటీవల కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌తో రెజ్లర్లు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా బ్రిజ్ భూషణ్‌పై జూన్ 15 లోపు ఛార్జిషీట్ దాఖలు చేస్తామని మంత్రి హామీ ఇవ్వడంతో రెజ్లర్లు తమ నిరసనలను తాత్కాలికంగా విరమించారు. అయితే తమ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం తీర్చకపోతే ఈ ఏడాది జరగనున్న ఏషియన్ గేమ్స్‌ను బాయ్‌కాట్ చేస్తామని రెజ్లర్లు హెచ్చరించారు. మరోవైపు.. రెజ్లింగ్ ఫెడరేషన్‌కు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ వెల్లడించింది. ఈ ఎన్నికలకు సంబంధించి జమ్ము కశ్మీర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని రిటర్నింగ్ అధికారిగా నియమించింది. జూలై 6 న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు ఎన్నికలు నిర్వహించి కొత్త ప్యానెల్‌ను ఎన్నుకోనున్నట్లు వెల్లడించింది.

# ప్రతి సమస్యపై లోతైన అధ్యయనం

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు వివిధ రంగాల ప్రముఖులతో మాట్లాడే కార్యక్రమం గురువారం నుంచి మొదలైంది. గొల్లప్రోలులో గురువారం ఉదయం పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ప్రముఖులు, వ్యాపారులు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, డాక్టర్లు, లాయర్లు, స్వచ్ఛంద సేవకులు, ఇతర రంగాల ప్రముఖులతో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. ఒక్కొక్కరితో ప్రత్యేకంగా మాట్లాడుతూ ఆయా రంగాల వారీగా నెలకొన్న పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకుని పుస్తకంలో నోట్ చేసుకున్నారు. ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితిని తెలుసుకునేందుకు, పిఠాపురం నియోజకవర్గంలోని స్థానిక సమస్యలను అవగతం చేసుకునేందుకు ఆయన ప్రాధాన్యమిచ్చారు. జనసేన ప్రభుత్వం వస్తే నియోజకవర్గానికి ఏం చేయాలి అన్న దాని మీద ప్రముఖులను అడిగి తెలుసుకున్నారు.

# 9 రాష్ట్రాలకు బిపర్‌జోయ్ అలెర్ట్

(మొదటిపేజీ తరువాయి)

పటేల్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. తుపాను ధాటికి 5గురు మృతిబిపార్‌జాయ్ తుపాను అప్పుడే విధ్వంసం మొదలు పెట్టింది. గుజరాత్ తీర ప్రాంతాలకు చేరుకుంటున్న సమయంలో ఐదుగురి ప్రాణాలను బలి తీసుకుంది.
జామ్‌నగర్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనలో 5గురు ప్రాణాలు కోల్పోయినట్టు ఎన్డీఆర్ఎఫ్ వెల్లడించింది. ప్రజల ప్రాణాలను కాపాడటానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పెషల్ టీమ్స్‌తో పాటు ప్రత్యేకంగా 18 బృందాలను సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది. "తుపాను తాకిడికి కొండ చరియలు విరిగి పడ్డాయి. జామ్‌నగర్‌లో ఇప్పటికే కొన్ని ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. నార్త్,సౌత్ ఏరియాల్లో టీమ్స్ రెడీగా ఉన్నాయి. రాజ్‌కోట్‌లో 2 టీమ్స్, జామ్‌నగర్‌లో ఓ టీమ్ సిద్ధంగా ఉంది. వీటితో పాటు 4-5 రిజర్వ్ టీమ్స్‌ని ఏర్పాటు చేశాం. ఇళ్లు ధ్వంసం కాకుండా చూడడమే మా ముందున్న అతి పెద్ద సవాలు. అలలు 3-6 మీటర్ల ఎత్తులో ఎగిసిపడే ప్రమాదముంది. వీలైనంత త్వరగా పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం"పెద్ద ఎత్తున ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు భారీ షిప్స్‌ని పంపించింది ఎన్డీఆర్ఎఫ్. కొందరు గర్భిణిల పరిస్థితి విషమంగా ఉండటం వల్ల ఆసుపత్రులకు తరలించారు. దాదాపు 15 ప్రాంతాల్లో రిజర్వ్ టీమ్‌లు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ సంస్థలు కూడా సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నాయి. 25 ఏళ్ల తర్వాత గుజరాత్ తీరాన్ని దాటబోతున్న తొలి తుపాను బిపార్జోయ్. గుజరాత్ తర్వాత రాజస్థాన్‌కు చేరుకునే అవకాశం కూడా ఉందనే అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ తుఫాను గత 10 సంవత్సరాల్లో తుపానుల రికార్డును బద్దలు కొట్టనుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. బిపర్జోయ్ తుపాను వల్ల ఇప్పటి వరకు ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది అరేబియా సముద్రంలో ఏర్పడిన తొలి తుపాను బిపర్జోయ్.. వేగంగా తీవ్ర తుపానుగా మారింది. తుపాను కారణంగా జూన్ 15న అంటే ఈరోజు పిడుగులు పడే అవకాశం ఉంది. జూన్ 15వ తేదీన తుపాను జఖౌ ఓడరేవు (గుజరాత్), మాండ్వి (గుజరాత్), కరాచీ (పాకిస్తాన్) మీదుగా మధ్యాహ్నం వరకు తీరం దాటబోతోంది. జూన్ 16న రాజస్థాన్ చేరుకునే అవకాశం ఉంది. ఐఎండీ ప్రకారం గరిష్ట గాలి వేగం 125 - 135 కిలోమీటర్ల వేగం నుంచి 150 కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రాణనష్టం వాటిల్లకుండా జాగ్రత్త పడుతున్నాయి. 46 వేల మంది సురక్షిత ప్రదేశాలకు తరలింపుపార్‌జాయ్ తుపాను వేగం పెరిగింది. కొన్ని గంటల్లోనే గుజరాత్ తీర ప్రాంతాన్ని గట్టిగా తాకనుంది. తుపాను ఇంకా తీరాన్ని తాకముందే విధ్వంసం మొదలైంది. పలు చోట్ల ఇళ్లు ధ్వంసమవుతున్నాయి. బలమైన గాలులకు కూలిపోతున్నాయి. కచ్, సౌరాష్ట్ర, మాండ్వితో పాటు గుజరాత్‌లోని దాదాపు 8 జిల్లాల్లో ప్రభావం కనిపించనుంది. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో ఎటఆ రెడ్ అలెర్ట్ ప్రకటించింది.. మాండ్విలో గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. ఈ శబ్దాలు అక్కడి ప్రజల్ని భయపెడుతున్నాయి. అత్యంత భయంకరంగా వీస్తున్న ఆ గాలుల తాకిడిని తట్టుకోవడం కష్టమే అంటున్నారు అధికారులు. బయటే కాదు. ఇంట్లో కూర్చున్నా కూడా గాలి వీస్తున్న శబ్దాలు చెవుల్లో మారుమోగుతున్నాయంటే...అక్కడ ఏ స్థాయిలో తుపాను ప్రభావం ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ ప్రాంతమంతా నిర్మానుష్యంగా మారింది. బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు ఇక్కడి ప్రజలు. రహదారులన్నీ ఖాళీగా కనిపిస్తున్నాయి. షాప్స్ అన్నీ మూసేశారు. టూరిస్ట్‌లను ఎక్కడికక్కడే ఆపేశారు అధికారులు. టూరిస్ట్ ప్లేసెస్‌నీ మూసేశారు. పర్యాటకులంతా హోటళ్లలోనే ఉండాలని అధికారులు ఆదేశించారు. బిపార్‌జాయ్ తుపాను అప్పుడే విధ్వంసం మొదలు పెట్టింది. గుజరాత్ తీర ప్రాంతాలకు చేరుకుంటున్న సమయంలో ఐదుగురి ప్రాణాలను బలి తీసుకుంది. జామ్‌నగర్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనలో 5గురు ప్రాణాలు కోల్పోయినట్టు ఎన్డీఆర్ఎఫ్ వెల్లడించింది. ప్రజల ప్రాణాలను కాపాడటానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పెషల్ టీమ్స్‌తో పాటు ప్రత్యేకంగా 18 బృందాలను సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది. "తుపాను తాకిడికి కొండ చరియలు విరిగి పడ్డాయి. జామ్‌నగర్‌లో ఇప్పటికే కొన్ని ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. నార్త్,సౌత్ ఏరియాల్లో టీమ్స్ రెడీగా ఉన్నాయి. రాజ్‌కోట్‌లో 2 టీమ్స్, జామ్‌నగర్‌లో ఓ టీమ్ సిద్ధంగా ఉంది. వీటితో పాటు 4-5 రిజర్వ్ టీమ్స్‌ని ఏర్పాటు చేశాం. ఇళ్లు ధ్వంసం కాకుండా చూడడమే మా ముందున్న అతి పెద్ద సవాలు. అలలు 3-6 మీటర్ల ఎత్తులో ఎగిసిపడే ప్రమాదముంది. వీలైనంత త్వరగా పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం"46 వేల మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు వెల్లడించారు. అంతే కాదు. 20 వేల పశువులనూ సురక్షిత ప్రదేశాలకు తరలించినట్టు తెలిపారు. ప్రత్యేకంగా షెల్టర్ హోమ్‌లు ఏర్పాటు చేశారు. నిత్యావసర సరుకులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నీ అందుబాటులో ఉంచారు అధికారులు. బలమైన గాలులు వీచి రోడ్లకు అడ్డంగా వాహనాలు, చెట్లు పడిపోయే ప్రమాదముందని ఎటఆ హెచ్చరించింది. ఈ రోడ్స్‌ని క్లియర్ చేసేందుకు 50 టీమ్‌లు సిద్ధంగా ఉన్నాయి. ప్రస్తుతం జకావ్ పోర్ట్ నుంచి 165 కిలోమీటర్ల దూరంలో ఉంది తుపాను. అటు ద్వారకా నుంచి 195 కిలోమీటర్లు, పోర్‌బందర్‌కి 275 కిలోమీటర్లు, పాకిస్థాన్‌లోని కరాచీ నుంచి 255 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. మాండ్వి, ద్వారకాలో ఇప్పటికే బలమైన గాలులు వీస్తున్నాయి. భారీ వర్షాలూ కురుస్తున్నాయి. సౌరాష్ట్ర, కచ్, జకావ్ పోర్ట్‌ని గట్టిగానే తాకనుంది బిపార్‌జాయ్. ఇక్కడికి చేరుకునే సమయానికి గంటకు 115-120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశాలున్నాయి

# హర్యానాలో 25 వరకు సెలవులు పొడిగింపు

**ఛండీఘడ్ :**

న్ నెల మధ్యలోకి వచ్చినా.. ఇంకా ఎండలు ఏ మాత్రం తగ్గలేదు. దీంతో ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఉదయం 11 దాటితే రోడ్లన్నీ అనేక చోట్ల కర్ఫ్యూను తలపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితులను పరిగణలోకి తీసుకున్న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో వేసవి సెలవులను మరో 10 రోజులు పొడిగించాలని ముఖ్యమంత్రి భూపేష్ బాఘేల్ విద్యాశాఖకు ఆదేశాలు జారీ చేశారు. జూన్ 26 నుంచి స్కూళ్లను తిరిగి ప్రారంభించాలని ఆదేశాల్లో ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి రాష్ట్రంలో ఈ నెల 16 అంటే ఎల్లుండి నుంచి వేసవి సెలవుల తర్వాత స్కూళ్లు ప్రారంభించాల్సి ఉంది. రాష్ట్రంలో ఎండవేడితో చిన్నారులు ఇబ్బంది పడకూడదన్న ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం ప్రకటించారు. సీఎం ప్రకటనతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇక.. తెలంగాణలో ఎండలు మండిపోతున్న వేళ.. పాఠశాలలకు వేసవి సెలవులను పెంచనున్నారంటూ చక్కర్లు కొడుతున్న వార్తలపై సర్కారు క్లారిటీ ఇచ్చింది. ముందుగా ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. జూన్ 12న పాఠశాలలు తెరిచారు. రాష్ట్రంలో గత కొంత కాలంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ క్రమంలో.. పాఠశాలలు తెరిస్తే.. పిల్లలు చాలా ఇబ్బందులు పడనున్నారని.. అందుకే సర్కారు వేసవి సెలవులను పొడగించే యోచన చేస్తుందంటూ.. సోషల్ మీడియాలో వార్తలు తెగ వైరల్ అవుతున్నాయి. అయితే.. ఈ వార్తలకు చెక్ పెడుతూ.. తెలంగాణ విద్యాశాఖ క్లారిటీ ఇచ్చింది. వేసవి సెలవులు పొడిగించే ఆలోచన లేదని స్పష్టం చేసింది.
మరోవైపు.. ఈసారి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు హెల్తీ డ్రింక్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే.. పాఠశాలలు పునప్రారంభం అయ్యే సమయానికి ఎండలు పూర్తిగా తగ్గే అవకాశం లేదు. అంతేకాకుండా.. పాఠశాలలకు వచ్చే క్రమంలో చాలా మంది పిల్లలు అల్పాహారం చేయకుండానే వస్తున్నట్టు రిపోర్టులు చెప్తున్నాయి. ఈ నేపథ్యంలోనే.. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం.. పాఠశాల ప్రారంభమైన తర్వాత 11 గంటల సమయంలో పిల్లలందరికీ రాగి జావా ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. దీంతో.. స్కూల్స్ ప్రారంభమైన మొదటి రోజు నుంచే రాగి జావను పిల్లలకు అందజేయనున్నారు.మరోవైపు ఏపీలో స్కూళ్లకు వేసవి సెలవులు ముగిశాయి. రేపటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత కొన్ని రోజులుగా ఏపీ వ్యాప్తంగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు, వేడిగాలుల దృష్ట్యా ఒంటి పూట బడులు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ నెల 17వ తేదీ వరకు ఒక్క పూట బడులు పెట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉదయం 7.30 గంటల నుంచి 11:30 గంటల వరకు మాత్రమే తరగతులు నిర్వహించాలని ఆదేశాలిచ్చింది.వేడి గాలులు తీవ్రత ఎక్కువగా ఉన్నందున స్కూళ్లు ప్రారంభ తేదీని వాయిదా వేయాలని ప్రతిపక్ష పార్టీలు, ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నప్పటికీ ఒంటి పూట బడుల నిర్వహణకే ప్రభుత్వం మొగ్గు చూపింది. ఈ నెల 19వ తేదీ నుంచి విద్యా ప్రణాళిక షెడ్యూలు ప్రకారం స్కూళ్లు పూర్తిస్థాయిలో నడుస్తాయని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది.

# ఆహార ద్రవ్యోల్బణాన్ని నిరోధించేందుకు ఆయిల్ దిగుమతులపై సుంకాలను తగ్గింపు

**న్యూఢిల్లీ :**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం బుధవారం అర్ధరాత్రి సంచలన నిర్ణయం తీసుకుంది. ఆహార ద్రవ్యోల్బణాన్ని నిరోధించేందుకు రిఫైన్డ్ సోయాబీన్ ఆయిల్, రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులపై సుంకాలను తగ్గించింది. ఈ రెండు నూనెలపైనా దిగుమతి సుంకాన్ని 17.5 శాతం నుంచి 12.5 శాతానికి తగ్గించింది. దీంతో వినియోగదారులకు కూడా ధరలు తగ్గే అవకాశం ఉంది.అయితే ట్రేడర్ల స్పందన వేరే విధంగా ఉంది. ప్రభుత్వం కేవలం సెంటిమెంట్ కోసమే ఈ చర్య తీసుకుందని, క్షేత్ర స్థాయిలో దీని ప్రభావం పెద్దగా ఉండదని చెప్తున్నారు. మన దేశం రిఫైన్డ్ సోయాబీన్, రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌లను అరుదుగా దిగుమతి చేసుకుంటుందని చెప్తున్నారు. వీటిని ముడి రూపంలోనే దిగుమతి చేసుకుని, భారత దేశంలోనే రిఫైన్ చేస్తారని చెప్తున్నారు. క్రూడ్ సోయాబీన్ ఆయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్, పామాయిల్‌లపై దిగుమతి సుంకం దాదాపు 5.50 శాతం.దేశీయంగా, అంతర్జాతీయంగా కొద్ది నెలలుగా వంట నూనెల ధరలు తగ్గిపోయాయని, సుంకాలను పెంచాలని



మార్కెట్ వర్గాలు కోరుతున్నాయి. కానీ ప్రభుత్వం ఈ సుంకాలను తగ్గించింది. ఎన్నికల ఏడాది కావడంతో ఆహార ద్రవ్యోల్బణంపై ప్రభుత్వం దృష్టి సారించిందని ట్రేడర్లు అంటున్నారు. ఎల్‌నినో సంవత్సరం కావడంతో 2023లో నైరుతి రుతుపవనాలపై ఆందోళన ఉందని అంటున్నారు. వంట నూనెల ధరలు అదుపులో ఉండాలని ప్రభుత్వం కోరుకుంటోందని చెప్తున్నారు. సుంకాల తగ్గింపు వల్ల తాత్కాలికంగా సెంటిమెంటల్ ప్రభావం ఉండవచ్చునని చెప్తున్నారు.2023 జూన్ 2నాటి సమాచారం ప్రకారం దిగుమతి చేసుకున్న క్రూడ్ పామాయిల్ ధర భారత దేశంలో టన్నుకు దాదాపు 860 డాలర్లు. ఇది గత ఏడాది కన్నా 45 శాతం తక్కువ. దిగుమతి చేసుకున్న క్రూడ్ సోయాబీన్ టన్ను ధర 970 డాలర్లు. ఇది గత ఏడాది కన్నా 43 శాతం తక్కువ. దిగుమతి చేసుకున్న క్రూడ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ధర టన్నుకు 860 డాలర్లు. ఇది గత ఏడాది కన్నా 55 శాతం తక్కువ.2023 ఏప్రిల్‌లో మన దేశం 1.05 మిలియన్ టన్నుల వంట నూనెలను దిగుమతి చేసుకుంది. ఇది గత ఏడాది ఇదే కాలంలో దిగుమతి చేసుకున్నదాని కన్నా 15 శాతం ఎక్కువ

# ఎట్టకేలకు టిడ్కో ఇళ్లు...

**విజయవాడ :**

ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ నెల 16న కృష్ణా జిల్లా గుడివాడలో పర్యటించనున్నారు. గుడివాడ మండలం మల్లాయపాలెం టిడ్కో గృహ సముదాయాన్ని ప్రారంభించిన అనంతరం జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఉదయం 9 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి మల్లాయపాలెం చేరుకుంటారు. అక్కడ టిడ్కో గృహ సముదాయాన్ని ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. ఆ తర్వాత జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించిన అనంతరం మధ్యాహ్నం తాడేపల్లి చేరుకుంటారు.గుడివాడ సమీపంలో 300 ఎకరాల్లో 8వేల 912 ఇళ్లను నిర్మించారు. అంతేకాకుండా, నవరత్నాలు-పేదలందరికీ ఇల్లు పథకం కింద టిడ్కో కాలనీకి ఆనుకుని 6వేల 700 వ్యక్తిగత ఇళ్లు కూడా నిర్మిస్తున్నారు. మొత్తంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో 27వేల 872 ఇళ్లు నిర్మాణం జరుగుతోంది. కృష్ణా జిల్లా వ్యాప్తంగా ంఖ ఎఏఆఊ.. పట్టణ ప్రాంతాల్లో 27వేల 872 ఇళ్లను నిర్మిస్తోంది. విజయవాడ, మచిలీపట్నం, గుడివాడ, జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు, ఉయ్యూరులో ఈ ఇళ్లను నిర్మిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లోని మధ్యతరగతి, పేదల గృహ అవసరాలను తక్కువ ఖర్చుతో తీర్చడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రూపొందించిన ఉమ్మడి వెంచర్ గృహాలు.కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరులలో నిర్మిస్తున్న గృహ సముదాయాల వద్ద మొత్తం రూ. 139.29 కోట్లతో రహదారులు, అండర్ గ్రౌం డ్రైనేజీల నిర్మాణం, విద్యుదీకరణ, తాగునీటి సరఫరా వంటి మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నారు.జిల్లాలోని మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరులో ఐదు



సంవత్సరాల క్రితం ప్రధాన మంత్రి ఆవా?సయోజన (పీఎంఏవై), ఆంధ్రప్రదేశ్ టౌన్ షిప్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవల్‌పమెంట్ కార్పోరేషన్ (ఏపీ టిడ్కో)సంయుక్త ఆధ్వర్యంలో 13,712 గృహల నిర్మాణాలను ప్రారంభించారు. 2019 నాటికి ఈ గృహసముదాయాల నిర్మాణం సగంపైనే పూర్తయింది. గృహల సముదాయాల నిర్మాణం, కాంట్రాక్టుల కేటాయింపుల్లో అకవతకలు జరిగాయనే కారణాలు చూపి రివర్స్ టెండరింగ్ పేరుతో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులను నిలిపివేశారు. ఏడాది క్రితం ఈ పనులను ప్రారంభించారు. గుడివాడలో 8,912 గృహాలను, మచిలీపట్నంలోని గోసంఘం, రుద్రవరం ప్రాంతాల్లో 2304 గృహాల నిర్మాణం, మౌలిక వసతుల పనులు చేశారు. అయితే రోడ్లు..ఇతర సౌకర్యాల కారణంగా గతంలో ప్రారంభోత్సవాలు వాయిదా పడ్డాయి. గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని నియోజకవర్గం కావడంతో ఆయన దగ్గరుండి అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఇప్పటికే నాలుగుసార్లు గుడివాడ నుంచి గెలిచిన కొడాలి నాని.. ఇక్కడి నుంచి వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఐదోసారి గెలుపుపై కన్నేశారు. ఈ క్రమంలో ఇప్పటికే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని ప్రజల వద్దకు బాగా తీసుకెళ్తున్నారు. అభివృద్ధి పనుల్ని కూడా వేగవంతం చేసి, నియోజకవర్గంలో మరోసారి తన ముద్ర వేసి ఇక తనకు తిరుగు లేకుండా చేయాలనే యోచనలో ఉన్నారు. ముఖ్యమంత్రితో టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవం ఏర్పాటు ఈయనే చేయించినట్లు తెలుస్తోంది.

# ప్రచారం ప్రారంభించిన నేతలు

**ఖమ్మం:**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు మరో ఐదు నెలల సమయం ఉంది. ఈ క్రమంలో పార్టీలన్నీ వ్యూహాలకు పదునుపెడుతున్నాయి. సమయం దగ్గర పడుతుండటంతో పలు పార్టీలు ఇప్పటి నుంచే వ్యూహాలు రచిస్తున్నాయి. గెలుపు గుర్రాలను రంగంలోకి దించేందుకు పార్టీలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. ఎక్కడ ఏ అభ్యర్థిని రంగంలోకి దించాలనే దానిపై ప్రముఖ పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. దీంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రాజకీయాలు వేడెక్కిపోతున్నాయి. నువ్వా.. నేనా అన్నట్లు ఇప్పటి నుంచి పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలో ఎక్కడా లేని విధంగా ఖమ్మం జిల్లా రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఖమ్మం జిల్లా పాలేరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.కొద్ది రోజులు ముందే ఎన్నికల ప్రచార రథాన్ని సిద్ధం చేసిన ఎమ్మెల్యే.. ప్రచార రథానికి పూజలు నిర్వహించి ప్రారంభించారు. ముందుగా కూసుమంచి మండలం ముత్యాల గూడెం గ్రామంలో ఈ ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాల.. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ఖమ్మం జిల్లా రాజకీయాలు హీటెక్కాయని అన్నారు. పాలేరులో మా ప్రత్యర్థి కాంగ్రెస్ అని, పాలేరులో గట్టి పోటీ ఉంటుందని, రాజకీయాలు అంటేనే పోటీ అని అన్నారు. నేను ఎపుడూ ప్రజల్లోనే ఉన్నాను.. ఎన్నికలు సమయం వచ్చింది కనుక ఎక్కువ తిరుగుతున్నాం.. ముఖ్యమంత్రి కేసీఆర్ సిట్టింగ్‌ల టికెట్స్ ఇస్తామన్నారని అన్నారు. టికెట్ గురించి ఆలోచనే లేదన్నారు. నాకు ఎన్నికల కోసం ప్రత్యేక వ్యూహాలు అవసరం లేదని పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పరిస్థితి ఈ ప్రభుత్వానికి పట్టదా ?

**శ్రీకాకుళం**

మండే ఎండలలో స్కూల్స్ పునః ప్రారంభించడం చాలా దురదృష్టకరం అని ప్రభుత్వం పాఠశాలకు సెలవులు పది రోజులు పెంచాలని శ్రీకాకుళం నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్ డిమాండ్ చేసారు. నీట్ యు.జి పరీక్ష లో జాతీయ స్థాయిలో శ్రీకాకుళం జిల్లా వాసి బోర వరుణ్ చక్రవర్తి మొదటి స్థానం లో రావడం చాలా గర్వం గా ఉందని అన్నారు. ఎపుడూ చూడని ఈ ఎండలకు బెదిరి, జడిసిపోయి పిల్లలుకు స్కూల్ ఓపెన్ చేసిన బదుల కు పూర్తి స్థాయిలో హాజరు కాకుండా బడికి బంద్ చెప్పారని అన్నారు. ఈ హాజరు సాకు గా చూపించి పిల్లలు కు అమ్మ వడి పథకం ప్రభుత్వం ఆపివేస్తోందో అని తల్లి తండ్రులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు.అసమర్ధ పాలనలో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురిఅవుతున్నారని గోరుచుట్టు పైన గొడ్డలి పోటులా ఓ పక్క ప్రభుత్వ పన్నుపోట్లు, ఇతర నిరంకుశ నిర్ణయాలు ప్రజలను తీవ్రంగా వేదిస్తుంటే ఈ సంవత్సరం మండే ఎండలుతో మరింతగా ప్రజలు బేజారు ఎత్తిపోతున్నారని అన్నారు .దానికి తోడుగా వైసీపీ ప్రభుత్వం కరెంటు ఛార్జిలు భారీగా నెల నెలా పెంచుకుంటూ పోతూ, వేళాపాళ లేని కరెంట్ కోతలుతో షాకుల కొడుతూ ప్రజలుకు నరకం చూపిస్తోందని అన్నారు.ఈ ఎండల ఉగ్ర రూపాన్ని, పరిస్థితిని పెద్దలే తట్టుకోలేక అల్లాడిపోతున్నా రని ఇక చిన్న పిల్లలు ఎలా భరించి పాఠశాలలకు వెళ్లి ఉండగలరని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలకు మరో పదిరోజులు సెలవులు పొడిగించాలని లేని యెడల ప్రజలు బాధలకు, ఆరోగ్యం భద్రతకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని వెంకటేష్ అన్నారు.

# కడప సీటుపై టెన్షన్

**కడప :**

వచ్చే ఎన్నికలలో ఎలాగైనా కడప లోక్ సభ స్థానాన్ని గెలుచుకోలేకపోతే మొదటికే మోసం వస్తుందని జగన్ భావిస్తున్నారు.వివేకా హత్య వెనుక అంత:పుర రహస్యం ఉందనీ, ఆధిపత్య పోరు ఉందనీ, అందుకే అవినాష్ ను కాపాడేందుకు జగన్ ప్రయత్ని స్తున్నారనీ జనం నమ్ముతుండటంతో.. అలాంటిదేమీ లేదని చాటేందుకైనా కడప లోక్ సభ స్థానంలో అవినాష్ రెడ్డి బదులు మరో అభ్యర్థిని నిలబెట్టాలన్న నిర్ణయానికి వచ్చేశారని పార్టీ శ్రేణులే చెబుతున్నాయి. ఒక వేళ అవినాష్ రెడ్డికి పార్టీ టికెట్ ఇచ్చినా అక్కడ గెలిచే పరిస్థితి లేదనీ, స్థానికంగా అవినాష్ పై తీవ్ర వ్యతిరేకత ఉందని సొంత సర్వేలే తేల్చేయడంతో ఇక అవినాష్ ను వదిలించేసుకోవడమే మేలన్న నిర్ణయానికి ఆయన వచ్చేశారంటున్నారు.ఇప్పటికే వివేకా హత్య కేసులో అవినాష్ అరెస్టు కాకుండా ఉండడానికి ముఖ్యమంత్రిగా తన అధికారాన్ని పూర్తిగా వినియోగించడమే కాకుండా శక్తికి మించి ప్రయత్నించిన జగన్ ఇంకా అదే పద్ధతి కొనసాగిస్తే అవినాష్ పై వ్యక్తమౌతున్న వ్యతిరేకత తనపై ప్రతిఫలించచే అవకాశాలున్నాయని గ్రహించారు. దీంతో వచ్చే ఎన్నికలలో కడప నుంచి ఎవరిని నిలబెడితే విజయం తథ్యం అన్న అన్వేషణ ప్రారంభించారు. అయితే కడప నుంచి వైఎస్ కుటుంబం బయట నుంచి ఎవరు నిలబడినా విజయం సాధించే అవకాశం లేదని అక్కడి పార్టీ శ్రేణులే చెబుతుండటంతో జగన్ తన తల్లినే అక్కడ వైసీపీ అభ్యర్థిగా నిలబెడితే బెటర్ అన్న భావన కు వచ్చారు. ఇందుకు విజయమ్మ అంగీకరిస్తారా అన్న విషయంలో అనుమానాలు ఉన్నాయి. ఎందుకంటే పార్టీ ఆవిర్భావం నుంచీ గౌరవాధ్యక్షురాలిగా ఉన్న తల్లిని జగన్ సాగనంపి ఆమెకు పార్టీతో ఉన్న సంబంధాన్ని తెంపేశారు. ఆ తరువాత నుంచీ ఆమె తన కుమార్తె షర్మిలతో పాటే ఆమె పార్టీ వైఎస్సార్టీపీ గౌరవాధ్యక్షురాలిగా పూర్తిగా తెలంగాణకే పరిమితమయ్యారు. అంతే కాదు జగన్మాత ఇప్పుడు కుమారుడిని ఇంటికి కూడా వెళ్లేందుకు సుముఖంగా లేరు. అందుకే ఇటీవల అమరావతి వచ్చినప్పటికీ తాడేపల్లి ప్యాలెస్ గడపలో అడుగు పెట్టలేదు. తన స్థాయికి ఏ మాత్రం తగకపోయినా సజ్జల నివాసానికి వెళ్లారు. దీంతో జగన్ కోరినంత మాత్రాన ఆమె కడప లోక్ సభ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీకి అంగీకరిస్తారా అన్న అనుమానాలు రాజకీయవర్గాల్లో వ్యక్తమౌతున్నాయి. ఏది ఏమైనా వచ్చే ఎన్నికలలో అవినాష్ రెడ్డికి మాత్రం కడప నుంచి పోటీ చేసే అవకాశం జగన్ ఇవ్వరన్నది మాత్రం కచ్చితమేనని అన్నారు. వివేకా హత్య కేసులో ఔట్ కమ్ ఏమిటన్నది పక్కన పెడితే.. వైసీపీకి అవినాష్ రెడ్డికి ఉన్న సంబంధం దాదాపుగా తెగిపోయినట్లేనని చెబుతున్నారు. వైఎస్ వివేకా హత్య కేసులో అవినాష్ ప్రమేయాన్ని కడప వాసులు గట్టిగా నమ్ముతుండటమే ఇందుకు కారణమని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో జగన్ కు అవినాష్ ను కడప నుంచి దూరం పెట్టడం తప్ప మరో మార్గం లేని పరిస్థితి ఏర్పడింది. అయితే అవినాష్ ను కాకుండా మరెవరిని నిలబెట్టాలన్న విషయానికి వస్తే.. అక్కడా జగన్ కు తాను దూరం పెట్టిన తల్లిని మళ్లీ తీసుకువచ్చి నిలబెడితే తప్ప ఆ సీటును కాపాడుకోలేని పరిస్థితి ఉందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. సరే జగన్ వెళ్లి తల్లిని కడప నుంచి వైసీపీ అభ్యర్థిగా నిలబడమని అర్ధిస్థారా? అలా అర్ధించినా, గౌరవాధ్యక్షురాలి పదవి నుంచి 'సగౌరవంగా' సాగనంపిన కొడుకు అభ్యర్థనను ఆమె ఔదాలుస్తారా అన్నవి ప్రశ్నలే? మొత్తం మీద అక్కడ నిలబడేది ఎవరన్నది పక్కన పెడితే ఆ సీటు అవినాష్ చేయి జారిందని మాత్రం నిస్సందేహంగా చెప్పవచ్చు.

# నీట్ ఫలితాలలో శ్రీచైతన్య విజయ దుందుభి

ఖమ్మం

నీట్ పరీక్షా ఫలితాలలో శ్రీచైతన్య, ఖమ్మం విద్యార్థులు జాతీయ స్థాయిలో విజయ దుందుభి మోగించారు.ఖమ్మంలోనే అత్యధికంగా ఇంటర్మీడియట్ తో పాటే 62, 213, 239, 495,511, 646, 653 వంటి ఆలిండియా 100లోపు, 1000లోపు అత్యుత్తమ ర్యాంకులు సాధించి జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులతో తెలంగాణ ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేశారు .తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ మారుతున్న పరీక్షా విదానలకు అనుగుణంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసి తులనాత్మక విద్యాప్రణాళికతో పాటు రాష్ట్రంలోనే బెస్ట్ అనదగ్గ లెక్చరర్లచే విద్యాబోధనను అందిస్తూ, విద్యా ప్రణాళికను తయారు చేసి దానికి తగిన అత్యుత్తమ స్థాయి బోధన సిబ్బందిని విద్యార్థులకు కల్పించడం వలన తమ



విద్యార్థులకు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మకమైన పోటీ పరీక్షలలో సునాయాసంగా ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులను సాధించగలుగుతున్నారని అన్నారు.ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్లు మల్లెంపాటి శ్రీవిద్య, అకడమిక్ బి. సాయిగీతిక, డి.జి.యమ్ సి.హెచ్. చేతన్ మాథూర్, అకడమిక్ డీన్ ఎన్.ఆర్.యస్.డి వర్మ, ఎ.జి.యం.లు , సి. హెచ్. బ్రహ్మం, జి. ప్రకాష్, జి. గోపాలక్రిష్ణ, ప్రిన్సిపాల్స్ అధ్యాపక బృందం అభినందనలు తెలియజేసారు

# బాసర ట్రిపుల్ ఐటీలో మరో విద్యార్థిని మృతి

**అదిలాబాద్,**

బాసర ఆర్జీయూకేటీలో ఏం జరుగుతోంది. వరుసగా విద్యార్థుల మరణాలు కలకలం రేపుతున్నాయి. వారం వ్యవధిలోనే ఇద్దరు విద్యార్థినుల మృతి అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. దీనిపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాయి. వారం వ్యవధిలోనే మరో విద్యార్థిని చనిపోవడం బాసర ట్రిపుల్ ఐటీలో కలకలం రేగింది. రెండు రోజుల క్రితం పీయూసీ మొదటి సంవత్సరం చదువుతున్న దీపిక అనే విద్యార్థిని మూత్రశాలలో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. ఈ సంఘటన నుంచి తేరుకోకముందే గురువారం వేకువజామున 2 గంటల ప్రాంతంలో పీయూసీ మొదటి సంవత్సరం చదువుతున్న 17 ఏళ్ల లిఖిత అనే విద్యార్థిని వసతి గృహం నాలుగో అంతస్తు నుంచి కిందపడి చనిపోయింది. అయితే లిఖితకు తీవ్ర గాయాలు కాగా.. విషయం గుర్తించిన విద్యార్థినులు యాజమాన్యానికి తెలిపారు. స్పందించిన యాజమాన్యం వెంటనే బాలికను స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆ తర్వాత భైంసా ఆసుపత్రికి.. మెరుగైన వైద్యం కోసం మళ్లీ నిర్మల్ కు పంపించారు. అయితే లిఖిత అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు.అయితే లిఖితది ఆత్మహత్య, హత్యా అనేది తెలియట్లేదు. ట్రిపుల్ ఐటీ అధికారులు మాత్రం ప్రమాదవశాత్తు జరిగిందని చెబుతున్నారు. ప్రమాదమా, కావాలనే లిఖిత బలవన్మరణానికి పాల్పడిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు. లిఖిత స్వస్థలం సిద్దిపేట జిల్లా గజ్వేల్. బుర్ర రాజు, రేణుక దంపతుల పెద్ద కుమార్తె. గజ్వేల్ లో మిర్చిబండి నిర్వహిస్తూ.. రాజు పిల్లలను చదివించుకుంటున్నాడు. వారం రోజుల క్రితమే లిఖిత హాస్టల్ కు వెళ్లిందని... ఇంతలోనే ఇలా జరగడంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో ఉన్న విద్యార్థిని లిఖిత మృతదేహాన్ని ఆర్జీయూకేటీ ఇంఛార్జ్ వీసీ వెంకటరమణ పరిశీలించారు. లిఖిత మృతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థిని మృతి దురదృష్టకరం అన్నారు. లిఖిత మరణం ప్రమాదవశాత్తు జరిగిందని... ఆర్జీయూకేటీలో మరణాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు మనోధైర్యం కోల్పోవద్దని వీసీ వివరించారు. బాసర ట్రిపుల్ ఐటీలో జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్, బీజేపీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వీసీ వెంకట రమణ ఎదుట బీజేపీ, కాంగ్రెస్ ఆందోళన చేపట్టాయి. సమాధానం చెప్పకుండానే వీసీ వెళ్లిపోవడం పట్ల రెండు పార్టీల శ్రేణులు, విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. వీసీ వాహనాన్ని బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు, విద్యార్థి సంఘాలు అడ్డుకున్నారు. పోలీసులు కలుగజేసుకొని రెండు పార్టీల కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# వైకాపా హయంలో అభివృద్ది శూన్యం

**విశాఖపట్నం**

వైసీపీ పాలనలో విశాఖ అభివృద్ధి శూన్యమని తెలు గు దేశం పార్టీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీభరత్ అన్నారు.విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖపార్లమెంటు పరిధిలో ఏడు నియో జకవర్గాల్లో పర్యటిస్తాం చామని ఎక్కడా అభివృద్ధి జాడ లేదన్నారు.డ్రైనేజీ గోడలు కూలి పోయి ఏళ్లు గడుస్తు న్న నిర్మాణాలు లేవని కాలుష్యం ఒక ప్రధాన సమస్య గా ఉందని దోమల బెడదకూడా విప రీతంగా వుందని అన్నారు. పేదలకు మేలు చేయాలనుకుంటే టిడ్కో ఇళ్లు ఇప్పటికీ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నిం చారు.హైదరాబా దుతో పోటీ పడాల్సిన నగరం నానాటికీ దిగజారిపో తోందని ఆవేదన వ్యక్తపరిచారు.శాసనసభ మాజీ సభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గండి బాబ్జి మాట్లాడుతూ ఆరు వారాల పాటు మీకోసం మీభరత్ కార్యక్రమం నిర్వహించామనిప్రజల కష్టాలు సమస్యలు స్వయంగా తెలుసుకున్నామని చెప్పారు.

## తహసీల్దార్ అటెండర్ ను చితకబాదిన మహిళలు

**అదిలాబాద్**

అదిలాబాద్ జిల్లా నేరేడిగొండ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో అటెండర్ అశోక్ ను మహిళలు చితకబాదారు. బీసి కులవృత్తులకు లక్షరూపాయల సహాయం కోసం ధరఖాస్తు చేసుకున్న మహిళకు ఓ అధికారి పేరిట అసభ్యకరమైన సందేశాలను అటెండర్ అశోక్ పంపిపట్లు సమాచారం. తనతో మాట్లాడితేనే ఇన్ కమ్ సర్టిఫికేట్ అప్రూవ్ అవుతుందని లేదంటే రిజెక్ట్ చేస్తానని అధికారి పేరిట వాట్సప్ లో వాయిస్ రికార్డ్ పంపాడు. దాంతో మహిళలు తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని అటెండర్ అశోక్ ను చితకబాది, పోలీసులకు అప్పగించారు.

## గడపగడపకు బీజేపీ

**అనకాపల్లి**

బిజెపి కార్యాలయంలో పత్రిక సమావేశం జరిగింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం జూన్ 21 నుండి 30వ తేదీ వరకు గడపగడపకు ప్రజల్లోకి వెళ్లే కార్యక్రమానికి బిజెపి శ్రేణులు శ్రీకారం చుట్టారు. మోదీ ప్రభుత్వం ప్రజలకు అందించే ప్రయోజనాలు మరియు బిజెపి ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు చేరవేసే విధంగా ఈ యొక్క కార్యక్రమానికి శ్రీకారం చెప్పారు. అదేవిధంగా జూన్ 18వ తేదీన అనకాపల్లిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు విచ్చేయనున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి జిల్లా నియోజకవర్గ ఇంచార్జ్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో 37 ఏళ్ల మహిళ మృతి

**ఏలూరు**

పుట్టుకతోనే మాట్లాడలేని పరిస్థితి 37 సంవత్సరాలు వచ్చినప్పటికీని కదలలేని పరిస్థితి మంచానికే పరిమితం అయిపోయిన భలే ప్రభావతి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల సజీవ దహనమైన ఘటన పెంటపాడు మండలం పడమర విప్పర గ్రామంలో చోటుచేసుకుంది. ఐదుగురు ఉండే ఈ కుటుంబ సభ్యులలో ఇద్దరు మగవారు చాపల చెరువు వద్దకు వెళ్ళగా మరో ఇద్దరు మంచినీటిగా బయటకు వెళ్లిన సమయంలో షార్ట్ సర్క్యూట్ వల్ల ఒక్కసారిగా చెలరేగిన మంటల వల్ల ప్రభావతి అరవలేని స్థితిలో కదల లేని స్థితిలో అగ్నికి ఆహుతి అయిపోయింది. కళ్ళముందే కాలిపోతున్న కదలలేని స్థితి అరవలేని పరిస్థితి. ఉదయం 6:30 గంటలకు జరిగిన ఈ సంఘటన చూపరులను కంటతడి పెట్టించాయి. ప్రమాద సంఘటన తెలుసుకున్న తాడేపల్లిగూడెం అగ్నిమాపక కేంద్రం వారు సంఘటన స్థలానికి వెళ్లి మంటలు ఆర్పారు కానీ అప్పటికే జరగవలసిన నష్టం పూర్తిగా జరిగిపోవడం చాలా బాధాకరం. ఈ మంటలతో గ్యాస్ సిలిండర్ పేలి ఒక్కసారిగా గుడిసె తగలబడిపోయింది. అగ్నిమాపక కేంద్రం వాళ్ళు సమాచారం మేరకు సుమారు రెండున్నర లక్షల ఆస్తి నష్టం ఉంటుందని అంచనా వేశారు.

## వ్యక్తి దారుణ హత్య

**అనంతపురం**



ఆ గ్రామం ఒక్కసారిగా ఈరోజు ఉదయం ఉలిక్కిపడింది. అనంతపురం జిల్లాకళ్యాణదుర్గం మండల పరిధిలోని కదరంపల్లి గ్రామంలో కురుబ పోలేరప్ప కుమారుడు గోవిందు (45) గురువారం తెల్లవారుజామున దారుణ హత్యకు గురయ్యాడు.తన వ్యవసాయ పొలంలో గొర్రెల మందకు కాపలకి వెళ్లిన గోవిందు పై పథకం ప్రకారం గుర్తుతెలియని వ్యక్తులు బండరాయితో తలపై మోది హత్య చేసినట్లుగా అక్కడి ఆనవాళ్లను బట్టి తెలుస్తోంది.ఆస్థి తగాదాలా,లేక ఇతరత్రా కారణాలతో ఈ హత్య జరిగిందనే అనే కోణంలో గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న కళ్యాణదుర్గం డిఎస్పి శ్రీనివాసులు సమగ్ర విచారణ చేపట్టాలని కళ్యాణదుర్గం రూరల్ ఎస్సై సుధాకర్ ను ఆదేశించారు. ఎస్సై సహా, పోలీసు సిబ్బంది కదరంపల్లికి చేరుకున్నారు.

## నీట్ ఫలితాలలో రెజొనెన్స్ అగ్రగామి



**ఖమ్మం**

నీట్ - 2023 ఫలితాలలో రెజొనెన్స్ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి ఖమ్మం జిల్లాలోనే అగ్ర గామిగా నిలిచారు.రెగ్యులర్ ఇంటర్మీడియట్ తో పాటే నీట్ లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు మొహమ్మద్. నాజియ అంజుమ్ 550 మార్కులు, యస్. దేవిక 513, జి. రమ్య 480 కె.సాయి ఆనంద్ 462, యస్.సాయి నేహ 449, వి. జోషిక 417, బి. వినీల 390 మార్కులు సాధించారు.ఈ సందర్భంగా డైరెక్టర్స్ ఆర్. వి. నాగేంద్ర కుమార్, కే. శ్రీధర్ రావు లు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయం సాధించడానికి పటిష్ఠమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం,బోధనానుభవం కలిగిన మేనేజ్ మెంట్ ఈ విజయానికి కారణమని అన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ మూలంగానే ఇంతటి ఘన విజయం సాధించామని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను, తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ సతీష్,ఎం.భాస్కర్ రెడ్డి, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యువగళంలో వారసులు...

**నెల్లూరు**

నారా లోకేష్ యువగళం యాత్ర నెల్లూరు జిల్లాలో ప్రవేశించింది. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం రామనారాయణ రెడ్డితోపాటు జిల్లా నాయకులు లోకేష్ కి ఘన స్వాగతం పలికారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి ముగ్గురు వైసీపీ ఎమ్మెల్యేలు టీడీపీలో చేరబోతున్న సందర్భంలో జిల్లాలో వారి హడావిడి బాగా ఎక్కువగా ఉంది. ప్రత్యేకించి ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం రామనారాయణ రెడ్డి బలప్రదర్శన చేశారు. అన్నీ అనుకున్నట్టు జరిగితే 2024 ఎన్నికల్లో ఆనం కుటుంబం రెండు చోట్ల పోటీ చేయాలని ఆశ పడుతోంది. ఆనం రామనారాయణ రెడ్డి కుమార్తె కైవల్యా రెడ్డికి ఆత్మకూరు సీటు, ఆనంకు నెల్లూరు రూరల్ సీటు ఆశించారు. అయితే అనుకోకుండా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కూడా టీడీపీలోకి వస్తుండటంతో ఆనంకు ఆ సీటు కుదర్లేదు. దీంతో ఆయనే ఆత్మకూరుకు షిఫ్ట్ అవుతున్నారు. ఇప్పటికే ఆత్మకూరులో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. తన అభిమానుల్ని, అనుచరుల్ని దగ్గరకు తీసుకుంటున్నారు. దాదాపుగా ఆయనకు ఆత్మకూరు టీడీపీ టికెట్ కన్ఫామ్ అనే చెప్పుకోవాలి. ఈ దశలో వారసుల్ని కూడా ఆనం ప్రమోట్ చేస్తున్నారు. ఆనం రామనారాయణ రెడ్డి కుమారుడు శుభకర్ రెడ్డి, కుమార్తె కైవల్యా రెడ్డి, అల్లుడు రితీష్ కుమార్ రెడ్డి, ఆనం వివేకానంద రెడ్డి తనయుడు రంగమయూర్ రెడ్డి, ఆనం కుటుంబానికే చెందిన టీడీపీ నేత వెంకట రమణారెడ్డి కూడా పాదయాత్రలో చురుగ్గా పాల్గొంటున్నారు. రాబోయే రోజుల్లో ఆనం ఫ్యామిలీ మళ్లీ రాజకీయాల్లో చురుగ్గా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు రామనారాయణ రెడ్డి. నారా లోకేష్ తో ఆనం కొత్తతరం నాయకులు కలసి నడిచేలా పాదయాత్రకు ఏర్పాట్లు చేశారు. నారా లోకేష్ యువగళం యాత్రకు జిల్లాలో ఘన స్వాగతం పలికారు నాయకులు. మర్రిపాడు మండలం ద్వారా జిల్లాలోకి ప్రవేశించిన యువగళం పాదయాత్రకి ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలనుంచి అపురూప స్పందన లభించింది. వెంకటగిరి ఎమ్మెల్యే, మాజీమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షులు బీదా రవిచంద్ర, మాజీ మంత్రులు సోమి రెడ్డి, నారాయణ, మాజీ ఎమ్మెల్యేలు బొల్లినేని రామారావు, కంభం విజయరామిరెడ్డి, కాటంరెడ్డి విష్ణు వర్ధన్ రెడ్డి, పరసా రత్నం, నెలవల సుబ్రమణ్యం, కురుగొండ్ల రామకృష్ణ తదితరులు పాదయాత్రకు హాజరయ్యారు. నెల్లూరు జిల్లాలో 2019 ఎన్నికల్లో వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. ఉమ్మడి జిల్లాలోని 10 స్థానాల్లో ఇప్పుడు ముగ్గురు ఎమ్మెల్యేలు టీడీపీలోకి వస్తున్నారు. మిగతా చోట్ల కూడా వైసీపీ అసంతృప్తులకు టీడీపీ గేలమేస్తోంది. ఎమ్మెల్యేలు మినహా వారి అనుచరులంతా లోకేష్ సమక్షంలో పాదయాత్రలోనే టీడీపీలో చేరేందుకు కార్యక్రమాలు రూపొందించారు. జిల్లాలో యువగళం పూర్తయిన తర్వాత ముగ్గురు ఎమ్మెల్యేలు నేరుగా చంద్రబాబుని కలసి టీడీపీలో చేరతారు. నెల్లూరు జిల్లాలో లోకేష్ యువగళం యాత్రను పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు ఆ ముగ్గురు ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకున్నారు. వారితోపాటు అనుచరులు కూడా జిల్లాలో యాత్ర విజయవంతం చేస్తామంటున్నారు. యువగళం యాత్ర నెల్లూరులోకి ప్రవేశించడంతో స్థానిక వైసీపీ నేతలు హడావిడి పడుతున్నారు.

# సెప్టెంబర్ లో అసెంబ్లీ రద్దేనా

**విజయవాడ :**

తెలంగాణతో పాటు ముందస్తు ఎన్నికలు ఏపీకి కూడా జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ రాజకీయ పార్టీలు గట్టిగా నమ్ముతున్నాయి. దానికి తగ్గట్లుగానే సన్నాహాలు చేసుకుంటున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికలకు అక్టోబర్‌లో షెడ్యూల్ .. డిసెంబర్ మొదటి వారంలో పోలింగ్ ఉండే అవకాశం ఉంది. ఏపీ కూడా కలిస్తే ఆరో రాష్ట్రం అవుతుంది. లేకపోతే పార్లమెంట్ ఎన్నికలతో పాటు మార్చిల మార్చిలో ఎన్నికలు జరుగుతాయి. సీఎం జగన్ పార్లమెంట్ తో పాటు ఎన్నికలు జరిగితే తన పథకాల అజెండాగా ఓట్లు అడగలేమని.. అప్పుటు టాపిక్ మారిపోతుందన్న ఉద్దేశంలో ఉన్నారని చెబుతున్నారు. అందుకే అసెంబ్లీకి ప్రత్యేకంగా ఎన్నికలు జరగాలని.. అందు కోసం ఐదారు నెలల ముందు అయినా పర్వాలేదనుకుంటున్నారని చెబుతున్నారు. సీఎం జగన్ తాను మంచి చేస్తేనే ఓట్లు వేయమని ప్రజల్ని అడుగుతున్నారు. ఐదేళ్లలో ప్రతీ ఇంటికి లబ్ది చేకూర్చానని చెబుతున్నారు. కొత్తగా ప్రకటించే పథకాలు ఏమీ ఉండవని.. మేనిఫెస్టోలో ఏమైనా కొత్తగా చెబుతారేమో తెలియదు కానీ..ఎన్నికలకు ముందు ఎలాంటి జనాకర్షక పథకాలు ఉండవని ఇప్పటికే ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు. కానీ ప్రస్తుతం అమలవుతున్న పథకాలు తమకు అందడం లేదని ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తగ్గించడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించారు. జగనన్న సురక్షా ద్వారా కొత్తగా పథకాల లబ్దిదారులను ఎంపిక చేయనున్నారు. రాలేదనుకున్న వారికి ఇస్తారు. ఇలా అసంతృప్తిని పూర్తిగా తగ్గించుకునే ప్రణాళికలన్నీ.. సెప్టెంబర్ లోపు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నారు. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలు పెద్దగా లేవు. ఆర్థిక లోటు భర్తీ కింద రూ. పది వేల కోట్లకుపైగానే కేంద్రం ఇచ్చింది. రూ. 30వేల కోట్లకుపైగా రుణ పరిమితి లభించింది. ఇప్పటి వరకూ రూ. ఇరవై వేల కోట్ల వరకూ రుణాలు తీసుకున్నారు.ఈ రుణాలతో కీలకమైన రైతు భ రోసా పథకానికి బటన్ నొక్కారు. నెలాఖరులో అమ్మఒడికి కూడా బటన్ నొక్కుతారు. ఆ తర్వాత పథకాలకు వేల కోట్లు అవసరం లేదు. అందుకే.. వీలైనంత వరకూ పార్టీ క్యాడర్ పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించేసి.. ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో ఉన్నారు. ఇప్పుడు తీసుకుంటున్న విధంగానే తీసుకుంటే అప్పుల పరిమితి ముగి?పోతే ఆ తర్వాత నిధుల కోసం వెదుక్కోవాల్సి వస్తుంది. వచ్చే మార్చి నాటికి అవి చాలా ఎక్కువ అవుతాయి. ఆ సమయంలో ఎన్నికలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందనేది వైఎస్ఆర్సీపీ వ్యూహకర్తల అంచనాగా చెబుతున్నారు.ఇప్పటికే ఉద్యోగులకు వారికి ఇవ్వాల్సిన హామీలను ఇచ్చి చల్ల బరిచారు. వారు సంతృప్తి చెందారా లేదా అన్న సంగతి పక్కన పెడితే... ఉద్యోగ సంఘాల నేతలు మాత్రం జగన్ ను పొగిడారు. వారికి ఇచ్చిన హామీలను అరవై రోజుల్లో అమలు చేస్తామన్నారు. అంటే.. ముందస్తు కోసం అసెంబ్లీని రద్దు చేసే సమయం అని కొంత మంది విశ్లేషిస్తున్నారు. తమపై ఏ వర్గానికి ఇక అసంతృప్తి ఉందో చూసి..ఆయా వర్గాలను సంతృప్తి పరిచే ప్రయత్నాలు ఇప్పటికే చేస్తున్నారని అంటున్నారు. ఈ లెక్క ప్రకారం చూసినా సీఎం జగన్ ముందస్తు కోసమేనని భావిస్తున్నారు.

# తమిళనాడు సీబీఐకి..నో ఎంట్రీ

**చెన్నై :**

తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ దర్యాప్తునకు తమ సాధారణ అనుమతిని తమిళనాడు ప్రభుత్వం ఉపసంహరించుకుంది. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి ఇస్తేనే సీబీఐ రాష్ట్రంలోకి రావాలని సీఎం స్టాలిన్ నిర్ణయించారు. దాంతో తెలంగాణ, పశ్చిమ బెంగాల్, కేరళ, రాజస్థాన్ రాష్ట్రాల బాటలో తమిళనాడు నడుస్తున్నట్లు అయింది. తమిళనాడు ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఇకపై ఏదైనా దర్యాప్తు చేయడానికి ముందు సీబీఐ ఈ రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల నేతల్ని ఇబ్బందులకు గురిచేసేందుకు దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తుందని సీఎం స్టాలిన్ ఆరోపించారు. అందువల్లే తాము రాష్ట్రంలో సీబీఐ విచారణకు రావాలంటే సాధారణ అనుమతిని ఉపసంహరించుకుంటూ నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడు మంత్రి వి సెంథిల్ బాలాజీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులపై తీవ్రంగా స్పందించారు. రాజకీయ ప్రత్యర్థులను బెదిరింపులకు గురిచేయడానికి ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను ఉసిగొల్పుతున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సమాఖ్య వ్యవస్థకు ఇది పూర్తి విరుద్ధమని, రాష్ట్రాల డెవలప్ మెంట్ కు సహకరించాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై నిఘా సంస్థలతో దాడి చేయించడం సరికాదన్నారు. ప్రాంతీయ పార్టీలను రాజకీయంగా ఎదుర్కోలేని పరిస్థితుల్లో అలాంటి నేతలను బెదిరించేందుకు బీజేపీ చేసే ప్రయత్నాలు ఫలించవు అన్నారు. కేంద్రం ఇప్పటికైనా ఈ విషయాన్ని తెలుసుకోవాలని సూచించారు. చెన్నైలోని మంత్రి బాలాజీ నివాసంతో పాటు డీఎంకే నేత స్వస్థలమైన కరూర్‌లో దాడులు చేసింది. ఈరోడ్ జిల్లాలో తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ (టాస్మాక్) లారీ కాంట్రాక్టర్ ఇంట్లో సైతం ఈడీ అధికారులు ఆకస్మిక దాడులు చేయడాన్ని డీఎంకే నేతలు తప్పుపడుతున్నారు.ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 1946 ప్రకారం ఢిల్లీ మినహా ఏ రాష్ట్రంలో సీబీఐ తన అధికారాల్ని వినియోగించు కోవాలన్నా ఆ రాష్ట్రం సాధారణ సమ్మతి తెలపాల్సి ఉంటుంది. అన్ని రాష్ట్రాలు ఇందుకు ఎప్పటికప్పుడు సమ్మతి నోటిఫికేషన్‌లు ఇస్తుంటాయి. సమ్మతి నోటిఫికేషన్ ప్రకారం... ఆయా రాష్ట్రాల్లో ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా సీబీఐ తనిఖీలు, దర్యాప్తులు చేయవచ్చు. సీబీఐకి సాధారణ మద్దతు ఉపసంహరించుకున్న రాష్ట్రాలు అన్నీ బీజేపీయేతర పార్టీల పాలనలో ఉన్నవే. కేంద్ర ప్రభుత్వ సంస్థలో అవినీతి జరిగిందని సమాచారం అందితే... కేసు గురించి కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాలి. ప్రభుత్వం ఇచ్చే అనుమతి మేరకే సీబీఐ కేసు దర్యాప్తులో ముందుకెళ్లాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఎన్నో కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్నాయి. వీటన్నింటిపై సీబీఐ కేసులు నమోదు చేయాలంటే ప్రతి కేసుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సి వస్తుంది. అయితే, రాష్ట్రాలు తమ సమ్మతి ఉపసంహరించుకున్నంత మాత్రాన సీబీఐ ఆ రాష్ట్రంలో అడుగు పెట్టడం ఆపలేరు. కోర్టులు ఆదేశిస్తే... దర్యాప్తు చేయవచ్చు. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం కూడా అడ్డుకోలేదు.

## బాసర ట్రిపుల్ ఐటీలో వరుస సంఘటనలు బాధాకరం మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**వికారాబాద్**

బాసర ట్రిపుల్ ఐటీలో వరుస సంఘటనలు బాధాకరమని విద్యా శాఖ మంత్రి సిబితా ఇంద్రరెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన రీడింగ్ రూం ను మంత్రి గురువారం ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ మొన్న జరిగిన విద్యార్థి మృతిపై కమిటీ వేశాం. విచారణ కొనసాగుతోంది. ఈ రోజు జరిగిన ఘటనలో ఇంకా పూర్తి సమాచారం లేదు. పూర్తి సమాచారం తెచ్చుకున్న తర్వాత మీడియా సమావేశం అన్ని విషయాలను వెల్లడిస్తామని అన్నారు. ఏదిఏమైనా విద్యార్థులు సమన్వయం పాటించి ఆత్మహత్యలకు పాల్పడవద్దని అన్నారు.

## వృద్ధులను వేధించడం నేరం



**కాకినాడ**

కని,పెంచి, పోషించి విద్యాబుద్ధులు చెప్పించిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ఆదరించకపోవడం చట్టరీత్యా నేరమని సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ అడబాల ట్రస్ట్ కార్యాలయంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ నిమిత్తం 2007లో కేంద్ర ప్రభుత్వం ఒక చట్టాన్ని అమలులోకి తెచ్చిందని అన్నారు. ఈ చట్ట ప్రకారం వారు సాధారణ జీవితం గడిపే విధంగా పిల్లలు, బంధువులు బాధ్యత వహించాలని అన్నారు. ఆస్తులను పంచమని, బ్యాంకు ఖాతాలను మార్చమని వేధించడం లేదా ఒత్తిడి చేయడం నేరమన్నారు. వృద్ధులను శారీరకంగా, మానసికంగా హింసించడం, ఆర్థికంగా దోపిడీ చేయడం సామాజికంగా చీత్కరించడం తగదని సత్యనారాయణ రాజు తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, చింతపల్లి సుబ్బారావు, ఎస్. శ్రీ నగేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్చాలి




**కాకినాడ**

బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తున్నందున సద్వినియోగపరుచుకోవాలని విశ్రాంతి ఉపాధ్యాయులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత పరస సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ అడబాల ట్రస్ట్ కార్యాలయంలో పరస సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇంటర్, పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్, పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించాలనే భావంతో సత్కరించి నగదు బహుమతిని అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్. వెంకట్రావు మాట్లాడుతూ విద్య అనేది మంచి పౌరులను తయారు చేసే ఒక సాధనమన్నారు. విద్యార్థి దశ నుంచి ఆదర్శ వ్యక్తిత్వంతో, పరోపకార భావనతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, రాజా, విజయలక్ష్మి, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## హోటల్స్ పై ఎన్ఫోర్స్ మెంట్ తనిఖీలు

**విశాఖపట్నం**

విశాఖ 93వ వార్డు నాయుడుతోట వేపగుంట ప్రాంతాలలో అనేక హోటల్స్, కిరాణా దుకాణాల పై జివిఎంసి జోన్8 ఎన్ఫోర్స్ మెంట్ సిబ్బంది దాడులు నిర్వహించారు. నిషిద్ధ ప్లాస్టిక్, పాలిథిన్ సంచులను స్వాధీనం చేసి వారిపై అపరాధరుసుములు వసూలు చేసారు. విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు జివిఎంసి కమిషనర్ ఎంతో ప్రయత్నిస్తున్నారని,నగర పరిధిలో చిన్న, పెద్ద దుకాణదారులు నిషేధిత ప్లాస్టిక్ అమ్మడం, వాడకం చేసినట్లయితే అపరాధ రుసుంతో పాటు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎన్ఫోర్స్ మెంట్ టీమ్ సభ్యులు తెలిపారు.

# అనారోగ్య బాధితులకు అండగా నిలుస్తున్న మంత్రి వేముల

## మహిళ గుండె ఆపరేషన్ కోసం 3 లక్షల ఎల్ఓసి అందజేసిన మంత్రి వేముల

**హైదరాబాద్**

అనారోగ్యం బారినపడి వైద్య ఖర్చులు భరించే ఆర్ధిక స్థోమత లేని బాధితులకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అండగా నిలుస్తున్నారు. సీఎం సహాయనిధి నుండి కోట్ల రూపాయలు ఇప్పించి బాల్కొండ నియోజకవర్గ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. నా నియోజకవర్గ ప్రజలందరూ నా కుటుంబ సభ్యులే అని చెప్పడమే కాకుండా ఆచరణలో చేసి చూపిస్తున్నారు. ఏ ఆపద వచ్చినా తాను ఉన్నాననే ధైర్యాన్ని ఇస్తున్నారు.తాజాగా.. బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలం హాసకొత్తూరు గ్రామానికి చెందిన సిహెచ్.వరలక్ష్మి గుండె సంబంధిత అనారోగ్యంతో బాధ పడుతున్నది. ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు ద్వారా మంత్రి దృష్టికి తీసుకురాగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో గుండె ఆపరేషన్ కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 3



లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించారు. 3 లక్షల ఎల్ఓసి కాపీ ని బాధిత మహిళ భర్త సిహెచ్. గంగాధర్ కు మంత్రి గురువారం హైదరాబాద్ లో అందజేశారు. బాధిత కుటుంబానికి మనోధైర్యం చెప్పారు.నిరుపేదలమైన తమకు గుండె ఆపరేషన్ కొరకు 3లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాకు అండగా నిలిచారని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ప్రశాంత్ రెడ్డి గారి మేలు మర్చి పోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేశారు.

# కలకలం రేపుతున్న ఐటీ దాడులు

**హైదరాబాద్ :**

తెలంగాణ బీఆర్ఎస్ కీలక నేతల నివాసాలు, కార్యాలయాలపై ఇన్ కంట్యాక్స్ దాడులు కలకలం రేపాయి. వరుసగా ముగ్గురు కీలక నేతల ఇళ్లు, ఆఫీసులు, వ్యాపార సంస్థల్లో ఐటీ దాడులతో ఒక్క సారిగా రాజకీయ వేడి రగులుకుంది. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో ఐటీ దాడుల సంఖ్య తగ్గిపోయింది. మరీ ముఖ్యంగా కొంత కాలం కిందట బీఆర్ఎస్ నాయకులే లక్ష్యంగా జరిగిన దాడుల తీవ్రత పూర్తిగా తగ్గిపోవడం వెనుక బీజేపీ కేసీఆర్ కూడా విమర్శలు బంద్ చేయడమే కారణమన్న చర్చ పొలిటికల్ సర్కిల్స్ లో జోరుగా సాగుతోంది. ఒకే సారి ముగ్గురు బీఆర్ఎస్ కీలక నేతలు లక్ష్యంగా ఐటీ దాడులు జరగడం సంచలనం సృష్టించింది. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, నాగర్ కర్నూలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల నివాసాలు, కార్యాలయాలలో దాదాపు 50 ఐటీ బృందాలు సోదాలు చేపట్టారు. వీరి నగదు లావాదేవీలపైన ఐటీ అధికారులు దృష్టి పెట్టారు. ఈ ముగ్గురూ బీఆర్ఎస్ కి చెందిన నగదును తమ వ్యాపార సంస్థల ద్వారా సర్క్యులేట్ చేస్తున్నారన్న ఆరోపణలతో సోదాలు జరుగుతున్నట్లు చెబుతున్నారు. మర్రి జనార్ధన్ రెడ్డికి.. వస్త్ర, జ్యూయలరీ వ్యాపారాలు ఉన్నాయి. కొత్త ప్రభాకర్ రెడ్డి సీఎం నియోజకవర్గం గజ్వేల్ ను చూసుకుంటున్నారు. సీఎం తరపున ఆయనే అన్నీ చక్క బెడుతూ ఉంటారు.పైళ్ల శేఖర్ రెడ్డికి రియల్ ఎస్టేట్ కంపెనీలతో పాటు కంపెనీలు కూడా ఉన్నాయని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ ముగ్గురి నివాసాలు కార్యాలయాలపై ఐటీ దాడులు బీఆర్ఎస్ లో కలకలం రేపుతున్నాయి. రాష్ట్రంలో బీఆర్ఎస్ నేతలపై దర్యాప్తు సంస్థలు నజర్ ఇటీవలి కాలంలో బీజేపీతో ఆ పార్టీ ఒక అవగాహనకు వచ్చిందన్న ప్రచారం ఇటీవలి కాలంలో జోరుగా సాగుతుం డటం అదీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. కమలం పార్టీకి ఒకింత ఇబ్బందికరంగా మారింది. ఒక వైపు కేసీఆర్ మోడీ, బీజేపీ లక్ష్యంగా విమర్శలకు చుక్క పెట్టేయడం, అదే సమయంలో ఢిల్లీ మద్యం కుంభ కోణంలో తెలంగాణ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుమార్తె కవితపై దర్యాప్తు సంస్థల విచారణ వేగం మందగించడంతో బీజేపీ, బీఆర్ఎస్ లు ఒక గూటి పక్షులే అన్న భావన పొలిటికల్ సర్కిల్స్ లో వ్యక్తం అయ్యింది. అయితే ఇప్పుడు ఐటీ అధికారులు ముగ్గురు బీఆర్ఎస్ నేతల నివాసాలూ , కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తుండటం, ఆ సోదాలు చేస్తున్న ఐటీ అధికారులు కేంద్ర బలగాలను భద్రతగా తెచ్చుకోవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పైగా ఈ సోదాలు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటనకు సరిగ్గా ఒక్క రోజు ముందు జరగడం ఆ ప్రాధాన్యతను మరింత పెంచింది.కొండాపూర్ లోని లుంబిని ఎస్ఎల్ఎన్ స్ప్రింగ్స్ విల్లాస్ లోని కొత్త ప్రభాకర్ రెడ్డి నివాసంలో బుసోదాలు జరుగుతున్నాయి. అదే సమయంలో ఆయన కార్యాలయాలలో కూడా సోదాలు జరుగుతున్నాయి. అలాగే జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36లోని మర్రి జనార్దన్ రెడ్డి ఇంటికి వెళ్లిన ఐటీ అధికారులు సోదాలను నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ నేతలతో పాటు నగరంలోని వివిధ రియలెస్టేట్ సంస్థల కార్యాలయాలు, షాపింగ్ మాల్స్ లో కూడా రెయిడ్స్ జరుగుతున్నాయి.

# పొంగులేటీ... నాన్చుడు ఏంటీ

**ఖమ్మం :**

తెలంగాణ రాజకీయాల్లో గత కొంతకాలంగా పొంగులేటి హాట్ టాపిక్ గా మారరు.. బిఆరెస్ నుండి బహిష్కరణ తరువాత పొంగులేటి ఏ పార్టీలోకి వెళు న్నరు.. ఏ పార్టీలోకి వెళ్తే లాభం.. ఆయన వల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్ని స్థానాలు గెలుచుకోవచ్చు అని అన్ని పార్టీలు బేరిజు వేసుకోవడంతో పాటు వారిని పార్టీలోకి ఆహ్వానించడానికి కూడా అన్ని పార్టీలు ముందున్నాయి.. ఇదే అంశం రాష్ట్ర వ్యాప్తంగా కూడా పెద్ద చర్చనే జరుగుతుంది.. అయితే ప్రస్తుతం పొంగులేటి ఏ పార్టీ లో చేరుతున్నారనే సాగదిత ధోరణి మొదటికే మోసం వచ్చేలా కనిపిస్తుంది.. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆత్మీయ సమ్మేళనలు నిర్వహించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారి సలహాలు, సూచనలు తీసుకున్నారు.. ఏ పార్టీలో చేరాలి కొత్త పార్టీ పెడితే ఎలా ఉంటుంది అనే దానిపై కూడా తీవ్రంగా మంతనాలే జరిగాయి.మరోవైపు పొంగులేటి మొదట్లో బీజేపీ లోనే చేరుతున్నారనే వార్తలు వినిపించాయి. బీజేపీ నేత ఈటెల సైతం పలుమార్లు పొంగులేటి తో భేటీ కావడంతో ఇక బీజేపీలోకే ఫైనల్ అనుకున్నారు.. అనంతరం బిఆరెస్ అసమ్మతి నేతలు, తెలంగాణ ఉద్యమకారులతో పొంగులేటి భేటీ అయి కొత్త పార్టీపైన కూడా చర్చ జరిగింది.. ఇక కర్ణాటక ఫలితాల వరకు వేచి చూసిన పొంగులేటి అక్కడ కాంగ్రెస్ భారీ మెజారిటీ తో గెలిచిన తరువాత తన చూపు కాంగ్రెస్ వైపు పడింది.. పలుమార్లు కాంగ్రెస్ నేతలతో రాహుల్ గాంధీ టీం తో కూడ మంతనాలు జరిపినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.. ఇక పొంగులేటి కాంగ్రెస్‌లో చేరడమే తరువాయి అని, మీడియా సమావేశం ఉండబోతుందని అనుకునే లోపే వాయిదా పడుతూ వస్తుందని ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు పొంగులేటిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా పొంగులేటి నాన్చుడు ధోరణిపై ఖమ్మం కాంగ్రెస్ నేతల అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. రేణుక చౌదరి, వి.హనుమానంతరావు లాంటి వారు బహిరంగగానే విమర్శలు చేస్తున్నారు.. పార్టీ లో చేరితే చేరాలి కానీ ఇంత హైప్ ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు.. గతంలో పొంగులేటి లేకున్నా ఖమ్మం లో 8 సీట్లు గెలిచిన ఘనత కాంగ్రెస్ ది అని.. తాము ఇప్పుడు కష్టపడ్డ ఖమ్మం క్లీన్ స్విప్ చేస్తామని ఖమ్మం నేతలు గుసగుసలాడుతున్నారాట.. పొంగులేటి అంత గొప్ప లిడర్ అయితే బిఆరెస్ ని ఎందుకు గెలిపించుకోలేకపోయాడని ఆ జిల్లా నేతలు గాంధీ భవన లో తమ బాధ చెప్పుకుంటున్నారట. కర్ణాటక గెలుపుతో ఉత్సాహంగా ఉన్న కాంగ్రెస్.. పొంగులేటి చేరికతో జోష్ వస్తుంది అనుకుంటే.. ఆయన నాన్చుడు ధోరణి మొదటికే మోసం వచ్చే అవకాశం ఉంది..

# మంత్రాల పేరుతో దర్జాగా దందా

**వరంగల్ :**

మంత్రాల పేరుతో దర్జాగా దందా చేస్తున్నాడు. ఇదే టైంలో పలువురు మహిళలపై కన్నేసి? కోరికలు తీర్చుకున్నాడు. ఎట్టలేకు కేటు బాబా ఆట కట్టించారు వరంగల్ నగర పోలీసులు. 40 ఏళ్ల క్రితం తమిళనాడు నుంచి వచ్చాడు...! వరంగల్ లో సెటిల్ అయ్యాడు. మంచి సెంటర్ చూసి....దందా స్టార్ట్ చేశాడు. పూజలు, మంత్రాలు, మంచి, చెడు అంటూ మాటలు చెబుతూ... స్థానికులతో పాటు వచ్చిపోయే వారిని నమ్మించాడు. మూడు పువ్వులు - ఆరు కాయలు లాగా దందా నడుస్తోంది. ఇక తన దగ్గరికి వచ్చే మహిళలపై కన్నేసి.... శారీరక కోరికలను కూడా తీర్చుకుంటున్నాడు. ఎదురుతిరిగితే బెదిరిస్తాడు. రోటిన్ స్టైల్ లోనే ఓ వివాహితపై కన్నేసి... వరంగల్ పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు ఓ ఫేక్ బాబా. నిందితుడిని అరెస్ట్ చేయటంతో పాటు... రిమాండ్ కు తరలించారు.వరంగల్ లో నగరంలో ఓ కీచక బాబా బాగోతం బట్టబయలైంది. వరంగల్ జిల్లా ఏనుమాముల ప్రాంతంలో షైక్నాలా లబ్బే అనే కీచక బాబాగా అవతరమెత్తాడు. తన మంత్రశక్తులతో కుటుంబంలో ఏమైనా కలహాలు, భార్య భర్తల మధ్య తగాధలు మరియు ఆరోగ్య సమస్యలు ఉంటే వాటిని పరిష్కరిస్తా అని నమ్మించి పలువురు మహిళలు, యువతులను లోబరుచుకుంటున్నాడు. ఇదే క్రమంలో తన దగ్గరికి వచ్చిన ఓ వివాహితపై కూడా కన్నేశాడు. ఆమెకు తన భర్తతో ఉన్న విబేధాలను దృష్టిలో ఉంచుకొని, పూజలు చేస్తున్నట్టు నటించి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని బాధిత మహిళ.. తన ఇంట్లోవారికి చెప్పింది. వెంటనే టాస్క్ ఫోర్స్ పోలీసులను ఆశ్రయించారు. దీంతో కీచక బాబా చీకటి దందా బయటపడింది.వెంటనే రంగంలోకి దిగిన టాస్క్ ఫోర్స్ పోలీసులు కీచక బాబాని అరెస్ట్ చేశారు. తాను తమిళనాడు చెందిన వ్యక్తిని అని... దాదాపు 40 సం. ల క్రితం ఇక్కడికి వచ్చి స్థిరపడినట్లు చెప్పుకొచ్చాడు. అతని వద్ద నుంచి మంత్రాలకు వాడే సామాగ్రి, తాయత్తులు, నిమ్మకాయలు, 25వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. అయితే ఇలాంటి బాబాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.

# అంగన్వాడీ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**డోన్**

అంగన్వాడీ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శేభారాణి,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం, మండల,పట్టణ అధ్యక్షులు పి. రామాంజనేయులు,ఎన్, శ్రీకాంత్ డిమాండ్ చేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద గురువారం ఉదయం దగ్గర అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కార్యదర్శి ఎన్.కె.నాగలక్ష్మి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతానన్న జగన్మోహన్ రెడ్డి గారి హామిని నెరవేర్చాలని,ఐసిడిఎస్ ను పరిరక్షిం చాలని, అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పెన్షన్, వి ఎ ష్ , ఇఎస్ఐ,రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు,వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని,హెల్పర్ల ప్రమోషన్ కు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టాలని,300 జనాభా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని,వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని,సర్వీస్ లో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, బీమా అమలు చేయాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని, ఆయిల్,కందిపప్పు




క్వాంటిటీ పెంచాలని డిమాండ్ చేశారు.ప్రస్తుత కాలంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల పెట్రోల్,డీజిల్, గ్యాస్,నిత్యవసర వస్తువుల ధరలు అనేక రెట్లు పెరిగాయని, కానీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను మాత్రం పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం 2018 లో అంగన్వాడి వర్కర్లకు 1500, హెల్పర్లకు 750, మినీ వర్కర్ కు 1250 పెంచుతున్నామని ప్రకటన చేసిందని కానీ ఇంతవరకు అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.2017 నుండి టిఏ బిల్లులు ఇవ్వడం లేదని,2022 ఏప్రిల్ 25న అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అంగన్వాడీలకు సమాన పనికి సమాన వేతనం,గ్రాట్యూటీ అమలు చేయాలని చెప్పినా ఇంతవరకు అమలు చేయలేదని,రకరకాల యాప్ లు తెచ్చి పని భారం మాత్రం భారీగా పెంచుతున్నారని ఎద్దేవా చేశారు.సెంటర్ల నిర్వహణకు పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితికి అంగన్వాడీలు నెట్టబడ్డారని,అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షణ పేరుతో ఫుడ్ కమిషనర్,ఎం ఎస్ కె, ఎమ్మార్వో,ఎండిఓ ,రాజకీయ నాయకులు ఇలా అనేకమంది విజిట్ ల పేరుతో అవమానిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరు ప్రాజెక్టులోని హనుమాయమ్మ ను రాజకీయ కక్షలతో నిర్ధాక్షిణ్యంగా చంపడమే దీనికి నిదర్శనం అన్నారు.కనీసం మట్టి ఖర్చులు ఇచ్చే దిక్కు కూడా లేదని ఈ నేపథ్యంలో అంగన్వాడీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ దశల వారీ ఆందోళనా కార్యక్రమాలలో భాగంగా జూలై 10,11వ తేదీలలో అఖిల భారత కోర్కెల దినం సందర్భంగా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని స్పష్టం చేశారు.అనంతరం సీనియర్ అసిస్టెంట్ ఈశ్వరయ్య గారికి కోర్కెలతో కూడిన మెమోరాండం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు షమీం బేగం,గౌసియా, మా దేవి అంగన్వాడి యూనియన్ నాయకురాలు గుల్జార్ బి, నాగలక్ష్మి, మేరీ,రాజేశ్వరి, వరలక్ష్మి 60 మందికి పైగా అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో ఐటీ హబ్..

**ప్రారంభించిన మంత్రులు కేటీఆర్, హరీష్ రావు**

**మెదక్:**

సిద్దిపేటలో మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ పర్యటిచారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రం సమీపంలోని నాగులబండలో రూ.63 కోట్ల వ్యయంతో నిర్మించిన ఐటీ హబ్‌ను మంత్రి హరీష్ రావుతో కలిసి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఐటీ టవర్ ఏర్పాటుతో ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉపయోగపడుతుందని తెలిపారు. పరోక్షంగా 4 వేల మందికి ఉపాధి అందు తుందని అన్నారు. 15 అంతర్జాతీయ కంపెనీలు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నాయని వెల్లడించారు.ఇంతకు ముందు పట్టణ శివారు ఇర్కోడులో రూ.6కోట్లతో నూతనంగా నిర్మించిన ఆధునిక కబేళా, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మహిళా ఉత్పత్తులు, ఇర్కోడ్ నాన్ వెజ్ ఆకుకూరలు, పంచాయతీరాజ్ శాఖ సేంద్రీయ ఎరువుల స్టాళ్లను ప్రారంభిం చారు. అనంతరం సిద్దిపేట పట్టణంలో బిటి, సిసి రోడ్లు, నర్సాపూర్ కప్పల కుంటలో సుందరీకరణ పనులకు శంకు స్థాపన చేశారు. అనంతరం నర్సా పూర్‌లో తాగునీటి సరఫరా పనులకు శంకుస్థాపన చేశారు. స్వచ్ఛ బడిని సందర్శించారు. మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ () సిద్దిపేటలోపర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభిస్తున్నారు. పట్టణ శివారు ఇర్కోడ్‌లో రూ.6 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మోడ్రన్ స్లాటర్ హౌస్‌ను, అందులో ఏర్పాటు చేసిన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మహిళా ఉత్పత్తులు, ఇర్కోడ్ నాన్‌వెజ్ పచ్చళ్లు, పంచాయతీరాజ్ శాఖ సేంద్రియ ఎరువుల స్టాళ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, తదితతలు పాల్గొన్నారు. అనంతరం సిద్దిపేట పట్టణంలో బీటీ, సీసీ రోడ్లకు, నర్సాపూర్ వద్ద గల కప్పలకుంట సుందరీకరణ పనులకు శకుస్థాపన చేశారు. ఆ తర్వాత నర్సాపూర్‌లో తాగునీటి సరఫరా పనులకు శంకుస్థాపన చేయనున్నారు. స్వచ్ఛ బడిని సందర్శిం చనున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు సిద్దిపేట జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న నాగులబండ వద్ద నిర్మించిన ఐటీ టవర్‌ను ప్రారంభిం చనున్నారు.

# అసభ్య వాయిస్ మెసేజ్ లు పెట్టిన ఎమ్మార్వో ఆఫీస్ అటెండర్

**అదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా నేరెడిగొండ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉద్రికత్త వాతావరణం నెలకొంది. తహశీల్దార్ కార్యాలయం అటెండర్ పై మహిళలు దాడి చేశారు. కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాడిని వచ్చిన మహిళలే టార్గెట్ చేశాడు. అటెండర్. అంతేకాకుండా వారి వద్ద నుంచి ఫోన్ నెంబర్లు తీసుకుని తహశీల్దార్ వచ్చేది లేనిది మిగతా విషయాల గురించి కాల్ చేసి సమచారం అందిస్తానంటూ నమ్మించేవాడు. దీంతో మహిళలు అటెండర్ మాయ మాటలను నమ్మి అతనికి నెంబర్ ఇచ్చేవారు. ఇదే అలుసుగా భావించిన అటెండర్ మహిళలకు అసభ్య పదజాలంతో వాయిస్ మెసేజ్ లు పంపేవాడు. ముందుగా మహిళలు లైట్ తీసుకున్నారు. దాని గురించి పట్టించుకోలేదు. కానీ.. రాను రాను అటెండర్ ఇంకా రెచ్చిపోయాడు అసభ్య కరమైన వాయిస్ తో ఓ మహిళకు మెసేజ్ పంపాడు. ఫోన్ కు మెసేజ్ రాగానే అది చూసిన మహిళ ఆ మెసేజ్ ను వినింది. దీంతో అమె ఆగ్రహానికి గురైంది. ఫోన్ నెంబర్ తీసుకుని ఇంత అసభ్య పదజాలంతో తనకు అటెండర్ వాయిస్ మెసేజ్ పంపాడంటూ తన తోటి మహిళలకు చెప్పింది.దీంతో ఆగ్రహంతో రెచ్చిపోయిన మహిళలు తహశీల్దార్ కార్యాలయం దగ్గరకు వెళ్లారు. అక్కడే వున్న అటెండర్ వద్దకు వెళ్లి అసభ్య మెసేజ్ గురించి ప్రశ్నించారు. దీంతో రెచ్చిపోయిన అటెండర్ ముందు వారి మాటలకు రెచ్చిపోయి నాకు ఏమీ తెలియదంటూ చేతులు దులుపుకున్నాడు. మహిళలకు అటెండర్ పై ఒక్కసారిగా దాడికి దిగారు. సమాచారం ఇస్తానంటూ ఇలాంటి వాయిస్ మెసేజ్ లు పంపిస్తావా అంటూ చెప్పుతో కొట్టుకుంటూ అటెండర్ ను బయటకు లాక్కుంటూ వచ్చారు. అయితే అక్కడే వున్న అధికారులు కొందరు పోలీసులకు సమచారం ఇచ్చారు. హుటా హుటిన చేరుకున్న పోలీసులు అటెంర్ ను కొడుతున్న మహిళలను అడ్డుకున్నారు.

# సిట్టింగ్ లకు ఫిట్టింగేనా...

**వరంగల్ :**

అసెంబ్లీ ఎన్నికల టైం దగ్గరపడుతున్న వేళ అధికార బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో టెన్షన్ మొదలైంది. టికెట్లపై ఫిట్టింగ్ పెడుతూ.. ఇప్పటికే ఆ పార్టీ అధినేత కేసీఆర్ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో? కొందరిలో గుబులు మొదలైందన్న చర్చ ఓరుగల్లు రాజకీయాల్లో గట్టిగా వినిపిస్తోంది కేసీఆర్. వ్యూహాలు రచించటంలో దిట్ట..! ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ... ప్రత్యర్థి పార్టీలను ఈజీగా బోల్తా కొట్టించేస్తారు..! సూటిగానే పదునైన మాటలతో... టార్గెట్ చేసి ఏకిపారేస్తారు.. ! కాస్త సైలెన్స్ గా ఉన్నారంటే... ఏదో మాస్టర్ స్కెచ్ తో ముందుకువస్తారన్నట్లు ఉంటుంది ఆయన తీరు..! ఆయన తీసుకొనే కొన్ని నిర్ణయాలు సొంత పార్టీకి కూడా అర్థం కాకుండా ఉంటాయి..! ఇటీవలే సిట్టింగ్ లకు ఫిట్టింగ్ పెడుతూ టికెట్ల విషయంపై కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. సర్వేల ఆధారంగానే టికెట్లు అని చెప్పిన కేసీఆర్... క్లియర్ కట్ గా హెచ్చరికలు పంపించేశారు. జాగ్రత్తగా పని చేసుకోవాలని? లేకపోతే మీకే నష్టమంటూ ఓ హింట్ కూడా ఇచ్చారు. సీన్ కట్ చేస్తే... ఈ వేడి కాస్త ఓరుగల్లు బీఆర్ఎస్ ను కూడా తాకింది. అధినేత హెచ్చరికల నేపథ్యంలో.... నాటి నుంచే ఎమ్మెల్యేల్లో టెన్షన్ మొదలైందని తెలుస్తోంది. ఈసారి మళ్లీ టికెట్ వస్తుందా..? అధినేత ఆలోచన ఎలా ఉంది..? చివరి నిమిషంలో హ్యాండ్ ఇస్తే ఎలా..? అనే ప్రశ్నలు వారి మదిని తొలిచి వేస్తున్నాయన్న టాక్ గట్టిగా వినిపిస్తోంది.ఉద్యమాల జిల్లాగా పేరు ఉన్న ఓరుగుల్లు అధికార బీఆర్ఎస్ కు అడ్డా అని చెప్పొచ్చు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు నుంచి కూడా ఇక్కడ బీఆర్ఎస్ కు పట్టు ఉంది. 2018లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భారీ అధిక్యత ప్రదర్శించిన జిల్లా వరంగల్ జిల్లానే. ప్రస్తుతం ఉన్న బలాన్ని చూస్తే ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాల అభ్యర్థులతోపాటు 11 అసెంబ్లీ సీట్లు గులాబీపార్టీ కోటాలోనే ఉన్నాయి. ఇవే కాక 8 ఎమ్మెల్సీలు ఆరు జిల్లా పరిషత్‌లను సొంతం చేసుకొని మిగిలిన రాజకీయ పార్టీలకు ఏ మాత్రం అందనంత అధిక్యత ప్రదర్శిస్తోంది. ఇదే సమయంలో ఆయా నియోజకవర్గాల్లో సిట్టింగ్ లతో పాటు ముఖ్య నేతలు కూడా టికెట్ల ఆశలు పెంచుకున్నారు. ఎవరి ప్రయత్నాల్లో వారు ఉండగా... పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలపై వ్యతిరేక నెలకొని ఉండటంతో.... ఈ సారి సీన్ మారే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.జిల్లాలో మొత్తం 12 అసెంబ్లీ స్థానాల్లో 11 స్థానాల్లో గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉండగా.. వీటిలో ఇప్పుడు పలు అసెంబ్లీ స్థానాల్లో ఇతర పార్టీలు బలపడ్డాయన్న సర్వే రిపోర్టులు గులాబీ పార్టీకి అందినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పలు సీట్లు కోల్పోయే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు కూడా అధినాయకత్వానికి చేరినట్లు వార్తలు వినిపి నిస్తున్నాయి. అయితే అలాంటి పరిస్థితికి అవకాశం రాకుండా చెక్ పెట్టాలని గులాబీ బాస్ కేసీఆర్ భావిస్తున్నారట..! సర్వేల్లో ఎవరైతే వెనకబడి ఉన్నారో వారికి టికెట్ల నిరాకరించి... కొత్తవారికి అవకాశం ఇవ్వాలని చూస్తున్నారట! ఇదీ కాస్త సిట్టింగ్ ఎమ్మెల్యే లకు బుగులు పుట్టిస్తున్నట్లు అయింది. ఇప్పటికే అధినేత హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో... కొందరు ఎమ్మెల్యేల్లో కంటి మీద కునుకు రాని పరిస్థితిగా ఉందన్న చర్చ వినిపిస్తోంది.ఓరుగల్లు నగర విషయానికొస్తే... తూర్పు సీటు విషయంలో గట్టిగా చర్చ జరుగుతోంది. ఇక్కడ్నుంచి ఓ ఎమ్మెల్సీ బరిలో నిలిచే అవకాశం ఉందన్న లీక్ లు బయటికి వస్తున్నాయి. ఇక ఎర్రబెల్లి, వినయ్ భాస్కర్, ఆరూరి రమేశ్ తో పాటు రెడ్యా నాయక్ వంటి నేతలకు టికెట్ల విషయంలో ఇబ్బందులు లేనప్పటికీ... మిగతా ఎమ్మెల్యేల విషయంలో మార్పులు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. భూపాలపల్లి నుంచి మాజీ స్పీకర్ మధుసూదన చారి పోటీ చేయాలని చూస్తున్నారు. ఇప్పటికే ఇక్కడ గండ్ర ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక జనగాం అభ్యర్థి మారుస్తారని... ఇక్కడ నుంచి అదే పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ పోటీ చేస్తారన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇక ఎంపీ కవిత... ఈసారి అసెంబ్లీ బరిలో ఉంటారని... ఇప్పటికే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకునే పనిలో పడ్డారు. ఆమె మహబూబాబాద్ సీటుపై కన్నేశారు. అయితే శంకర్ నాయక్ కు మరోసారి టికెట్ ఇస్తారా లేదా అనేది కూడా చర్చ నడుస్తోంది. ఇక ములుగు సీటు కాంగ్రెస్ ఖాతాలో ఉండగా...ఈసారి ఎలాగైనా గెలవాలని బీఆర్ఎస్ భావిస్తోంది. ఇక్కడ్నుంచి ఓ మహిళా ప్రజాప్రతినిధి(జెడ్పీటీసీ)పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక స్టేషన్ ఘన్ పూర్ లోనూ ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్సీ అన్నట్లు ఉంది.మొత్తంగా కేసీఆర్ హెచ్చరికలు ఇవ్వటం... కొందరు ఎమ్మెల్యేలకు ఫిట్టింగ్ పెట్టేలాగే కనిపిస్తోంది. అదే జరిగితే ఓరుగల్లు బీఆర్ఎస్ ల్లో పలువురు ఔట్ అయ్యే అవకాశం ఉంది. మరోసారి ఎవరికి టికెట్లు ఇస్తారు..? ఎవర్ని పక్కనపెడతారనే దానిపై అంచనాలు కూడా బయటికి వస్తున్నాయి. వీటిల్లో ఏది నిజమవుతుందనేది చూడాలి?!

# సినిమాటిక్ కిడ్నాప్‌లు కలకలం

**విశాఖపట్టణం :**

విశాఖలో సినిమాటిక్ కిడ్నాప్‌లు రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపాయి. ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుటుంబీకులు కిడ్నాప్ కు గురయ్యారు. ఆడిటర్ గన్నమనేని వెంకటేశ్వరరావుతోపాటు, ఎంపీ ఎంవీవీ భార్య, కుమారుడు కిడ్నాప్ కు గురయ్యారు. జీవీ వృత్తిరీత్యా ఆడిటర్.. వైసీపీ నేతగా కూడా ఉన్నారు. ఆయన ఎంపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకి కూడా ఈయనే ఆడిటర్‌గా ఉన్నారు. రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో పార్టనర్ కూడా. గతంలో హాయగ్రీవ భూవివాదంలో మొదటిసారిగా తెరపైకి వచ్చింది జీవీ పేరు. అప్పట్లో జీవీ తనను బెదిరిస్తున్నాడని హాయగ్రీవ సంస్థ డైరెక్టర్ జగదీశ్వరుడు ఆరోపణలు చేశారు. అప్పుడు తొలిసారిగా జీవీ మీడియా ముందుకు వచ్చిన తన వ్యాపారాల వివరాలను బయటపెట్టారు. కొన్నాళ్లుగా స్తబ్దుగా ఉన్న ఈ వ్యవహారం తర్వాత ఇప్పుడు ఏకంగా కిడ్నాప్ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. జీవీ ఒక్కరే కాదు.. ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ భార్య జ్యోతి, కుమారుడు కూడా కనిపించడంలేదు. వాళ్లిద్దరినీ అపహరించిన కిడ్నాపర్లు డబ్బు డిమాండ్ చేస్తూ ఆడిటర్ జీవీకి ఫోన్ చేశారు. ఆ తర్వాత ఆయన కూడా కనిపించడం లేదంటున్నారు. కిడ్నాపర్లను అరెస్ట్ చేసి ఎంపీ కుటుంబసభ్యుల్ని కాపాడామన్న పోలీసులు

విశాఖ వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుటుంబం కిడ్నాప్ వ్యవహారం కలకలం రేపుతోంది. ఎంపీ భార్య , కుమారుడితో పాటు ప్రముఖ ఆడిటర్ జీవీని కిడ్నాప్ చేశారు. రుషికొండ సమీపంలో ఎంపీ ఇల్లు ఉంది. ఆయన వ్యాపార వ్యవహారాల నిమిత్తం హైదరాబాద్‌లో ఉన్నారు. ఈ సమయంలో ఇంట్లోకి చొరబడిన దుండగులు.. ఎంపీ భార్య, కుమారుడ్ని అదుపులోకి తీసుకున్నారు. తర్వాత వారి ద్వారా ఆడిటర్ జీవీని కూడా పిలించి ..ఆయనను కూడా కిడ్నాప్ చేశారు. ఆడిటర్ జీవీ స్మార్ట్ సిటీ కార్పొరేష్ మాజీ డైరక్టర్ కూడా. ఈ కిడ్నాప్ .. హైదరాబాద్‌లో ఉన్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ స్పందించారు. ఈ ఘాతుకానికి పాల్పడింది రౌడీషీటర్ హేమంత్ అని చెబుతున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో పోలీసులు ఏ వివరాలను బయటకు వెల్లడించడం లేదు. అయితే ఆడిటర్ జీవీ అలియాస్ గన్నమనేని వెంకటేశ్వరరావు, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ మధ్య చాలా కాలంగా భూ వివాదాలు ఉన్నాయని భావిస్తున్నాయి. వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చిన మొదట్లో ఇద్దరూ కలిసి వ్యాపారం చేసేవారు. ఇటీవల వారి మధ్య విబేధాలు వచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో.. ఇలా ఆడిటర్ తో పాటు.. ఎంపీ భార్య, కుమారుడ్ని రౌడషీటర్ కిడ్నాప్ చేయడం సంచలనంగా మారింది. ఈ కిడ్నాప్ వెనుక ఆడిటర్ జీవీ ఉన్నారా లేకపోతే ఆయన కూడా కిడ్నాపయ్యారా అన్నది పోలీసులు వెల్లడించడం లేదు. పోలీసులు మాత్రం కిడ్నాప్ కథ సుఖాంతమయిందని. .ఎంపీ భార్యతో పాటు కుమారుడ్ని కూడా విడిపించామని నిందితుల్ని అరెస్ట్ చేశామని.. మీడియాకు అనధికారిక సమాచారం ఇచ్చారు. సాయంత్రంలోపు అన్ని విషయాలను బయటపెడతామని చెప్పారు. అటు ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఇటు ఆడిటర్ జీవీ ఇద్దరూ వైఎస్ఆర్‌సీపీ నాయకులే కావడంతో.. అసలు ఈ కిడ్నాప్ వ్యహహారం వివాదాస్పదం అయ్యే చాన్స్ ఉండటంతో.. పోలీసులు కూడా గుంభనంగా ఉన్నారు. ఎంపీ ఎంవీవీ వర్గీయులు మాత్రం ఈ ఘటన వెనుక రౌడీషీటర్ హేమంత్ ఉన్నారని చెబుతున్నారు. అసలు ఎంపీ కుటుంబసభ్యుల్నే కిడ్నాప్ చేసేంత ధైర్యం ఓ సాధారణ రౌడీషీటర్ ఎందుకు చేస్తారన్నది ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. మరో వైపు ఎంపీ కుటుంబసభ్యులను ఇంట్లో నుంచే కిడ్నాప్ చేయడం సంచలనం సృష్టించిది. అదీ కూడా ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చేస్తామంటూ ... వైఎస్ఆర్‌సీపీ నేతలు ప్రకటిస్తున్న పట్టణంలో ఓ ఎంపీ కుటుంబసభ్యుల్ని పట్టపగలు కిడ్నాప్ చేయడం చిన్న విషయం కాదని.. రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి.

# నీట్ పీజీ ఫలితాలు విడుదల

**విజయవాడ :**

నేషనల్ మెడికల్ కమిషన్ విడుదల చేసిన నీట్ పీజీ ర్యాంకుల ప్రాధాన్య క్రమాన్ని అనుసరించి ఆంధ్రప్రదేశ్‌లోని డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ తాజా జాబితాను జూన్ 14న విడుదల చేసింది. మెడికల్ పీజీ(ఎండీ/ఎంఎస్) విద్యలో మొత్తం 8,667 మంది అభ్యర్థులు కటాఫ్ మార్కులకు లోబడి ర్యాంకులు సాధించారు. పీజీ దంత వైద్య(ఎండీఎస్) విభాగంలో 672 మంది మెరిట్ ఆర్డర్‌లో ర్యాంకులు సాధించినట్లు వర్సిటీ వెల్లడించింది. మెడికల్ పీజీ ఎండీ/ఎంఎస్ కోర్సుల్లో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1200 సీట్లు, ప్రైవేటు వైద్య కళాశాలల్లో 1400 సీట్లు అందుబాటులో ఉండగా ఈ ఏడాది మరిన్ని సీట్లు పెరిగే అవకాశం ఉంది. అలాగే పీజీ డెంటల్ విభాగంలో సుమారు 375 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు వైద్య విద్యాసంస్థల్లో ఎండీ, ఎంఎస్, పీజీ డిప్లొమా, డీఎన్‌బీ కోర్సుల్లో ప్రవేశాలకు మార్చి 5న నీట్ పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. అయితే నీట్ పీజీ స్కోరుకార్డులను మార్చి 26న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఔఃఇఓూ) విడుదల చేసింది. నీట్ పీజీ 2023 కౌన్సెలింగ్‌ను మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ) జులై నెలలో ప్రారంభించే అవకాశం ఉంది. పీజీ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన కౌన్సెలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులుఆగస్టు 11లోపు మెడికల్ ఇంటర్న్‌షిప్ పూర్తయ్యేలా ఉండాలి. కాగా, ఢిల్లీ ఎయిమ్స్‌తో పాటు దేశంలోని ఇతర ఎయిమ్స్, చండీగఢ్ పోస్టు గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, పుదుచ్చేరిలోని జిప్‌మర్, బెంగళూరులోని నిమ్‌హాన్స్, త్రివేంద్రంలోని చిత్ర తిరునాల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ సంస్థల్లో అడ్మిషన్లకు నీట్ ప్రవేశ పరీక్ష వర్తించదని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామ్స్ (ఔఃఇ) వెల్లడించిన విషయం తెలిసిందే.నీట్ యూజీ-2023 పరీక్ష ఫలితాలు జూన్ 13న విడుదలైన సంగతి తెలిసిందే. ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఏపీకి చెందిన విద్యార్థి ఆల్ ఇండియా రెండో ర్యాంకుతో సత్తా చాటాడు. నీట్ ఫలితాల్లో శ్రీకాకుళం జిల్లాకు చెందిన బోర వరుణ్ చక్రవర్తి, తమిళనాడుకు చెందిన ప్రభంజన్ ఇద్దరూ 720/720 మార్కులు సాధించి 99.99 పర్సంటైల్‌తో అదరగొట్టారు. ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో ఏపీ విద్యార్థి వైఎల్ ప్రవధాన్ రెడ్డి తర్వాత ర్యాంకు సాధించగా.. ఎస్సీ కేటగిరీలో ఏపీకి చెందిన కె.యశశ్రీకి రెండో ర్యాంకు వచ్చింది. ఈ ఏడాది నీట్ పరీక్షకు దేశవ్యాప్తంగా మొత్తం 11,45,976మంది అర్హత సాధించగా.. ఏపీ నుంచి 42,836, తెలంగాణ నుంచి 42,654మంది అభ్యర్థులు ఉన్నారు. తెలంగాణకు చెందిన కె.జి.రఘురాం రెడ్డి జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు సాధించాడు. నీట్‌కు అర్హత సాధించిన వారిలో యూపీ, మహారాష్ట్ర, రాజస్థాన్‌ల నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఉన్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలిపింది. జాతీయ ర్యాంకుల్లో మన విద్యార్థులు..? మహిళల కేటగిరీలో కణి యశశ్రీ 6వ ర్యాంకు (జాతీయ ర్యాంకు 40), కల్వకుంట్ల ప్రణతిరెడ్డి 9 (జాతీయ ర్యాంకు 45), జాగృతి బోడెద్దుల 10 (జాతీయ ర్యాంకు 49), గంధమనేని గిరివర్షిత 11 (జాతీయ ర్యాంకు 51), లక్ష్మీరష్మిత గండికోట 12 (జాతీయ ర్యాంకు 52), గిలడ ప్రాచి 17 ర్యాంకు (జాతీయ ర్యాంకు 65)వ సాధించారు.? ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో మొదటి ర్యాంకు వై.లక్ష్మీప్రవర్ధనరెడ్డి (జాతీయర్యాంకు 25)? ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో 5వ ర్యాంకు తెల్లావరుణ్ రెడ్డి (జాతీయ ర్యాంకు 105)? ఎస్సీ విభాగంలో 2వ ర్యాంకు యశశ్రీ (జాతీయ ర్యాంకు 40) ఎస్సీ విభాగంలో 7వ ర్యాంకు కొల్లాబత్తుల ప్రీతం సిద్ధార్థ (జాతీయ ర్యాంకు 299)? ఎస్టీ విభాగంలో మొదటి ర్యాంకు ఎం.జ్యోతిలాల్ చవాన్ (జాతీయ ర్యాంకు 119) ఎస్టీ విభాగంలో 3వ ర్యాంకు లావుడ్య మధు బాలాజీ (జాతీయ ర్యాంకు 445)

## జంట హత్యల కాలయముడు దొరికాడు

### బాపురంలో తల్లి, కూతుర్ల హత్యలు చేసిన ముద్దాయి అరెస్ట్

**కౌతాళం**

బాపురం గ్రామానికి చెందిన బోయ తలారి హనుమంతమ్మ, ఆమె కూతురు మహాదేవి ల హత్యకేసులో నిందితుడిని పోలీసుల అరెస్టు చేసారు. మృతురాలు మహాదేశికి నిందితుడు బోయ రమేష్ తో గత నెల రోజుల క్రిందట హచ్చోలి మఠము లో పెద్దలు వివాహం జరిపించారు. అయితే పెళ్లి అయ్యాక టెక్కలి కోట లో ఉండాలని రమేష్ మరియు మహాదేవి గ్రామ వాలంటీర్ అయినందున బాపురం లోనే కాపురం ఉండాలనే విషయం లో ఈ నెల 9 వ తేదీ రాత్రి గొడవ పడగా బంధువులు సర్ది చెప్పి వెళ్లగా అదే రోజు రాత్రి ఈ విషయం లో గొడవ పడి రమేష్ తన భార్య మహాదేవి ని మరియు



అత్త హనుమంతమ్మ ని బలమైన పట్టుడు కట్టేతో ఇరువురిని తలల మీద కొట్టి చంపాడు. ముద్దాయి రమేష్ మీద హనుమంతమ్మ అన్న అయ్యప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసారు. కేసులో దర్యాప్తులో భాగంగా కోసిగి సర్కిల్ సిఐ. ఎరిసావలి, కౌతాలం ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యం లో టీమ్ ని ఏర్పాటు చేసారు. నిందితుడు రమేష్ అరెస్టు చేసారు.

## తెల్లారితే పెళ్లి, వడదెబ్బతో వరుడు మృతి

**అదిలాబాద్ :**

పెళ్లి కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. ఇంటి ముందు పందిరి వేశారు. పెళ్లి కొడుకును కూడా చేశారు. హల్దీ, మెహందీ ఇలా అన్ని ఫంక్షన్లను ఫుల్లుగా ఎంజాయ్ చేశారు. ఇక ఓ అమ్మాయ మెడలో తాళి కట్టి.. మరో కొత్త జీవితాన్ని ప్రారంభించాలనుకున్నాడు. కానీ అంతలోనే ఆ కలలన్నీ కల్లలుగా మారాయి. తెల్లారితే పెళ్లి పీటలు ఎక్కాల్సిన ఆ యువకుడు ప్రాణాలు కోల్పోయి పాడె మీదకు ఎక్కాడు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా గుడ్లబోరీ గ్రామానికి చెందిన తిరుపతి అనే యువకుడికి పెళ్లి ఫిక్స్ చేశారు. జూన్ 14వ తేదీన ముహూర్తం కూడా ఫిక్స్ చేశారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేశారు. మరికొన్ని గంటల్లోనే పెళ్లి జరగబోతుందని అనుకుంటుండగా.. ఇంతలోనే అనుకోని విషాదం జరిగింది. పెళ్లి కొడుకుకు వడదెబ్బ తగిలింది. ఈక్రమంలోనే కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతున్నాడు. అయితే వాంతులు, విరేచనాలతో తీవ్ర స్థాయిలో ఇబ్బంది పడ్డాడు. మంగళవారం రాత్రి చికిత్స పొందుతూ పెళ్లి కుమారుడు చనిపోయాడు. దీంతో ఆ ఇంటా విషాదం నెలకొంది.వడ దెబ్బ తగిలిన వెంటనే ఇలా చేస్తే ప్రాణాలు దక్కుతాయి: రోడ్డు పక్కన ఎవరైనా వడ దెబ్బతో పడిపోయినా, లేదా మీకే వడ దెబ్బ తగిలినట్లుగా సందేహం కలిగిన తప్పకుండా ప్రథమ చికిత్స అవసరం. వీలైతే ఇతరుల సాయం తీసుకునైనా ఇక్కడ చెప్పినట్లు చేయండి. ? ఎవరైనా వడదెబ్బకు గురై పడిపోయినట్లయితే అంబులెన్స్‌కు కాల్ చేయాలి. ? అంబులెన్స్ వచ్చేలోపు మీరు బాధితుడిని చల్లగా ఉండే ప్రదేశం లేదా చెట్టు నీడలోకి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయాలి.? అవసరమైతే బాధితుడిపై అదనగా ఏమైనా దుస్తులు ఉంటే వాటిని తొలగించి గాలి తగిలేలా చూడండి. ? ఆ వ్యక్తి శరీర ఉష్ణోగ్రత తగ్గించడం కోసం క్లాత్‌ను చల్లని నీటితో తడిపి శరీరాన్ని తుడవండి.? వడదెబ్బ వల్ల బాధితుడి శరీర ఉష్ణోగ్రత 104 ఈకు చేరుకొనే అవకాశం ఉంటుంది. దాన్ని 101 ఈ నుంచి 102 ఈ వరకు తగ్గించాలి.? థర్మామీటర్లు అందుబాటులో లేకపోయినా ప్రథమ చికిత్స చేయడానికి వెనకాడకండి.? వీలైతే బాధితుడిని సమీపంలోని ఏదైనా ఆఫీస్, షాప్, ఇంట్లోకి తీసుకెళ్లి చల్లని వాతావరణంలో ఉంచండి. ? ఐస్ ప్యాక్‌లు అందుబాటులో ఉంటే బాధితుడి చంకలు, గజ్జలు, మెడ, వీపు భాగాల్లో పెట్టండి. ? పైన చెప్పిన శరీర భాగాల్లో రక్తనాళాలు చర్మానికి దగ్గరగా ఉంటాయి. అవి చల్లబడితే శరీర ఉష్ణోగ్రత తగ్గుతుంది.? బాధితుడి షవర్ కిందకు తీసుకెళ్లి స్నానం చేయించినా పర్వాలేదు. లేదా చల్లని నీటి టబ్‌లోనైనా ముంచవచ్చు.? ఆరోగ్యం, యవ్వనంగా ఉండే వ్యక్తి తీవ్ర వ్యాయామం వల్ల వడ దెబ్బకు గురైతే.. 'ఎక్సర్షనల్ హీట్ స్ట్రోక్' అని అంటారు. వీరికి ఐస్ బాత్ చేయించాలి. ? వృద్ధులు, చిన్న పిల్లలు, దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు లేదా వ్యాయామం చేయని వ్యక్తులు, మద్యం తాగేవాళ్లు వడదెబ్బకు గురైనట్లయితే ఐస్ లేదా మంచును అస్సలు ఉపయోగించవద్దు. అలా చేస్తే చేయడం చాలా ప్రమాదకరం. వీలైనంత వరకు సాధారణ నీటితోనే వారి శరీర ఉష్ణోగ్రత తగ్గించే ప్రయత్నం చేయాలి.

## 18 నాటికి తెలంగాణకు రుతుపవనాలు



**హైదరాబాద్ :**

నైరుతి రుతపవనాల రాక ఈ ఏడాది ఆలస్యమవుతోంది. రెండ్రోజుల క్రితం రుతుపవనాలు ఏపీలోకి ప్రవేశించాయి. మె?దటగా రాయలసీమలోని కొన్ని ప్రాంతాలను రుతుపవనాలు తాకగా.. క్రమంగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించనున్నాయి. అయితే ఇప్పుడు రుతపవనాలు కాస్త నెమ్మదిగా కదులుతున్నట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. వచ్చే వారం రోజుల్లో ఏపీ వ్యాప్తంగా విస్తరించనుండగా..ఆ తర్వాత తెలంగాణను కూడా తాకనున్నాయని చెప్పారు. అయితే ఈ నెల 18వ లోపు తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశముందని అధికారులు తెలిపారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి మరింత సమయం పడుతుందని చెప్పారు.రుతుపవనాల ఆలస్యంతో మరోవైపు తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. పశ్చిమ దిశ నుంచి బలమైన గాలులు వీస్తుండడంతో తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్లు హెచ్చరించారు. మంచిర్యాల, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, కుమురంభీం సహా పలు జిల్లాల్లో వేడి గాలుల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని చెప్పారు. అలాగే ఇవాళ, రేపు రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. బుధవారం అత్యధికంగా కరీంనగర్ జిల్లా తంగులలో 45.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు కాగా మెదక్‌లో కనిష్టంగా 25.2 డిగ్రీ సెల్సీయస్ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు.అలాగే రుతు పవనాల రాక ఆలస్యం కావటంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. తొందరపడి విత్తనాలు విత్తుకోవద్దని సూచిస్తున్నారు. రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకిన తర్వాతే విత్తనాలు వేయటం మంచిదని చెబుతున్నారు. ఈనెల 18న రుతు పవనాలు రాష్ట్రాన్ని తాకే అవకాశం ఉన్నందున సరిపడ వర్షాలు పడిన తర్వాతే విత్తనాలు వేసుకోవాలని సూచిస్తున్నారు

# ఎంపీనా ... ఎమ్మెల్యేనా..

## గుంటూరు కేంద్రంగా అడుగులు

**గుంటూరు :**

అంబటి రాయుడు క్రికెట్ అభిమానులకు పరిచయం అక్కర్లేని పేరు. ఆంధ్రప్రదేశ్ నుంచి భారత జట్టులో స్థానం సంపాదించి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారు అంబటి రాయుడు. మైదానంలో పరుగుల వరద సృష్టించిన అంబటి రాయుడు ఇటీవలే రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే సెకండ్ ఇన్నింగ్స్ కోసం అంబటి రాయుడు రెడీ అయినట్లు ప్రచారం జరుగుతుంది. అటు తెలంగాణ కాంగ్రెస్‌లో చేరి మల్కాజ్‌గిరి ఎంపీగా పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. మరోవైపు ఏపీలో వైసీపీలో చేరి గుంటూరు లోక్ సభ లేదా పొన్నూరు అసెంబ్లీకి పోటీ చేస్తారంటూ కూడా ఊహాగానాలు వినిపించాయి. అంబటి రాయుడు ఇంతకీ ఏ రాష్ట్రంలో ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారంటూ అభిమానులు గందరగోళానికి గురయ్యారు. అయితే ఓ ప్రముఖ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అంబటి రాయుడు తన సెకండ్ ఇన్నింగ్స్‌పై కీలక ప్రకటన చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు తన దృష్టిని రాజకీయాల వైపు మళ్లించేలా చేశాయని చెప్పుకొచ్చారు. అయితే తాను ప్రస్తుతం తన సొంత జిల్లాపైనే ఫోకస్ పెట్టినట్లు అంబటి రాయుడు వెల్లడించారు. తన సెకండ్ ఇన్నింగ్స్ పాలిటిక్స్ అని చెప్పక చెప్పిన అంబటి రాయుడు వచ్చే ఎన్నికల్లో ఎక్కడ నుంచి పోటీ చేస్తారనేదానిపై మాత్రం సమాధానం ఇవ్వలేదు. అయితే వైఎస్ జగన్‌పై ప్రసంశలు కురిపించడంతో వైసీపీలో చేరతారని గుసగుసలు వినిపిస్తున్నాయి. నెల రోజుల వ్యవధిలో సీఎం వైఎస్ జగన్‌తో అంబటి రాయుడు భేటీ కావడం అందుకు నిదర్శనమనే ప్రచారం రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది. మరోవైపు వైసీపీలో చేరిక ఇక లాంఛనమేనని వచ్చే ఎన్నికల్లో గుంటూరు లోక్ సభ లేదా పొన్నూరు నుంచి అసెంబ్లీకి పోటీ చేసే ఛాన్స్ ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. రాజకీయాల్లో సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు క్రికెటర్ అంబటి రాయుడు రెఢీ అవుతున్నారు. ఒకవైపు ఐపీఎల్ ఆడుతూనే



మరోవైపు తన సెకండ్ ఇన్నింగ్స్ పాలిటిక్స్ అని హింట్ ఇచ్చేశారు. రాజకీయాల్లో తనను రెండు అంశాలు ఇన్‌స్పైర్ చేసినట్లు అంబటి రాయుడు వెల్లడించారు. కొన్నాళ్ల క్రితం సిద్ధిపేటలో తాను ల్యాండ్ కొనుగోలు చేశానని.. అప్పుడు అక్కడ రెండు తడులకు నీరు వచ్చేది కాదు. కానీ.. ఇప్పుడు నీరు పుష్కలంగా ఉంది. దానికి కారణం కాళేశ్వరం ప్రాజెక్ట్ అని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో ఏపీ ప్రభుత్వంపైనా ప్రసంశలు కురిపించారు. సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో రిచ్, పూర్‌ను డివైడ్ చేస్తూ అనేక సంక్షేమ పథకాలు పథకాలను అమలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. పేదల కష్టం ఏంటో తనకు తెలుసునని చెప్పుకొచ్చారు. ఏపీలో పేదల కోసం జగన్ ఎంతో చేస్తున్నారని కొనియాడారు. విద్యార్థుల చదువుకోసం అనేక పథకాలు రూపొందిస్తున్నారని... పేద ప్రజలు రిచ్ అయ్యేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని ఈ అంశాలే తనకు రాజకీయాలపట్ల ఆసక్తి చూపించాయని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పట్ల క్రికెటర్ అంబటి రాయుడు తన అభిమానాన్ని ప్రదర్శిస్తూ వచ్చారు. సీఎం వైఎస్ జగన్ ట్విటర్‌ను ఫాలో కావడం...సీఎం ట్వీట్స్‌ను రీ ట్వీట్స్ చేయడం...ప్రసంసలతో ముంచెత్తడం చేస్తూ ఉండేవాడు. దీంతో ఇక అంబటి రాయుడు వైసీపీలో చేరడం దాదాపు ఖాయంగా ప్రచారం జరిగింది. అయితే దీనిపై రాయుడు ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. కానీ ఓ ప్రముఖ ఛానల్‌లో రాజకీయాలపై తనకు ఆసక్తి ఉందని తేల్చి చెప్పేశారు. అంతేకాదు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని సంకేతాలు ఇచ్చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు యూత్ పట్ల ఎంతో శ్రద్ధ ఉంది అని.. యువతను అభివృద్ధి చేయడానికి ఆయన కృషి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఇటీవల సీఎం వైఎస్ జగన్‌ను కలిసినప్పుడు యువత గురించి తమ మధ్య చర్చ జరిగిందని తెలిపారు. యూత్‌కు క్రికెట్ అకాడమీ ఏర్పాటు గురించి మాట్లాడినట్లు తెలిపారు. సీఎస్‌కే లాంటి ఫ్రాంచైజీ.. ప్రభుత్వం కలిసి పనిచేస్తే.. యువతకు ఎంతో మంచి జరుగుతుందని ఇదే విషయాన్ని సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అంబటి రాయుడు గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తి. దీంతో తన ప్రాంతాన్ని ఎలా అభివృద్ధి చేయాలి అనే దానిపై తన ఆలోచన అని అంబటి రాయుడు వెల్లడించారు. స్థానిక ప్రజలతో మమేమకం అవుతూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఆలోచనలు చేస్తున్నానని..ఏది చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందో అన్నీ అడిగి తెలుసుకుంటున్నట్లు వెల్లడించారు. 'నేను వచ్చింది కృష్ణా డెల్టా ఏరియా నుంచి. ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం నా డ్రీమ్. సీఎం జగన్ మచిలీపట్నం పోర్టును అభివృద్ధి చేస్తున్నారు. దీని ద్వారా ఎంతో అభివృద్ధి జరగబోతోంది. డెల్టాను బంగారం చేయడమే నా లక్ష్యం. అభివృద్ధి రెండు రకాలుగా ఉంటుంది. సోషల్ డెవలప్మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఉంటాయి. ఏదో నాలుగు బిల్డింగ్‌లు కడితే అభివృద్ధి అవుతుందా.. అందరూ ఎదిగేలా ప్లాన్ చేయాలి. బందరు పోర్టు ద్వారా తెలంగాణకు కూడా లాభం జరుగుతుంది. దానికి సగం డబ్బు తెలంగాణ కూడా ఇవ్వాలి. ఈ పోర్టు ద్వారా ఇంకా ఎన్నో పరిశ్రమలు రానున్నాయి అంటూ అంబటి రాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపోతే ఇంటర్వ్యూలో అంబటి రాయుడు పాలిటిక్స్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. పాలిటిక్స్‌లోకి వస్తే ఫుల్ టైం ఉండాలి. పార్ట్ టైం కాదు కదా అంటూ అంబటి రాయుడు చెప్పుకొచ్చారు. కొన్నాళ్లు ఏపీలో.. ఇంకొన్నాళ్లు హైదరాబాద్‌లో, మరికొన్నాళ్లు అమెరికాలో ఉండటం కుదరదు కదా అని అన్నారు. ప్రస్తుతం అయితే ప్రజల్లో తిరుగుతున్నా.. మాట్లాడుతున్నా.. వారి సమస్యలు తెలుసుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో యువత ఇంకా రాజకీయాల్లోకి రావాలంటూ తన మనసులో మాట బయటపెట్టారు. యువత సమస్యలు వారికే అర్థం అవుతాయి అని చెప్పుకొచ్చారు. ప్రాంతాల వారీగా అనేక సమస్యలు ఉంటాయి. వాటిని గుర్తించి పరిష్కరించాలి అంటూ అంబటి రాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు ప్రతీ ప్రాంతం, ప్రతీ గ్రామం అభివృద్ధి చెందాలి అన్నదే తన లక్ష్యమన్నారు. అందర్నీ ఒక్కచోటికి వచ్చేలా, అందరూ ఒక్క దగ్గరే ఉండాలనడం, పేదవారు మన ఇంట్లో పని చేయాలనడం పద్దతి కాదు అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతీ వర్గం ఎదగాలి. ప్రతీ మనిషి డెవలప్ కావాలి అన్నదే తన ధ్యేయం అని అంబటి రాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలను పరిశీలిస్తుంటే ఇక అంబటి రాయుడు త్వరలోనే రాజకీయ ఆరంగేట్రం చేయబోతున్నారని తెలుస్తోంది. క్రికెట్ బ్యాట్‌తో మైదానంలో పరుగుల వరద సృష్టించిన అంబటి రాయుడు మరి పాలిటిక్స్‌లో అదే స్థాయిలో దూసుకు పోతారా లేదా అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# అధ్యక్షా... ఎందుకీ మౌనం

**హైదరాబాద్ :**

తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకుంటూ బీజేపీ విషయంలో సైలెంట్‌గా ఉంటున్నారు. అయితే హఠాత్తుగా కేసీఆర్ వ్యూహం మార్చడం ఈ ఏడాది చివర్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాజకీయ వర్గాల్లో ఊహాగానాలకు దారితీసింది. గత వారం రోజులుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆయన ప్రసంగించిన మూడు బహిరంగ సభల్లో.. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడారే తప్పా.. బీజేపీని పల్లెత్తు మాట కూడా అనకపోవడం గమనార్హం. బీజేపీతో కేసీఆర్‌కు ఎప్పటి నుంచో రహస్య అవగాహన ఉందని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రం ఈ పరిణామంపై ఆశ్చర్యపోనక్కర్లేదనే చెప్పాలి. 'కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తర్వాత బీజేపీ, బీఆర్ఎస్‌లు ఒక అడుగు వెనక్కి వేశాయి. కేసీఆర్ ఇప్పుడు కాంగ్రెస్‌ను ఓడించగల పార్టీగా చూస్తున్నారు' అని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. రెండేళ్ళుగా తన ప్రధాన లక్ష్యంగా ఉన్న బీజేపీని తప్పిస్తూ.. కేసీఆర్ కాంగ్రెస్ పార్టీని ఏకిపారేయడం ప్రారంభించడంలో ఆశ్చర్యం లేదు. గత వారం రోజులుగా నిర్మల్, నాగర్‌కర్నూల్, గద్వాల్‌లలో జరిగిన బహిరంగ సభల్లో కేసీఆర్ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడినా బీజేపీని విమర్శించకుండా చేసిన ప్రసంగాలు రాజకీయ వర్గాలను విస్మయానికి గురిచేశాయి. నవంబర్-డిసెంబర్ 2023లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ముందు అతని ప్రసంగాల కంటెంట్, టోన్, టేనర్ వ్యూహంలో మార్పును సూచిస్తున్నాయి. "ఇది బిఆర్ఎస్, బిజెపిల మధ్య ప్యాకేజీలో



భాగం తప్ప మరొకటి కాదు. సిబిఐ, ఈడి, ఇతర కేంద్ర ఏజెన్సీలను ఉపయోగించుకుంటామని బెదిరించడం ద్వారా బిజెపి దాదాపు ప్రతి రాష్ట్రంలోనూ ఇదే వ్యూహాన్ని ఉపయోగిస్తోంది" అని షబ్బీర్ తనపై వచ్చిన ఆరోపణలకు స్పష్టమైన సూచనగా చెప్పారు. ఇటీవల జరిగిన బహిరంగ సభల్లో బీఆర్ఎస్ అధినేత కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడుతూ పార్టీని బంగాళాఖాతంలో పడేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తానని కాంగ్రెస్ నేతలు హామీ ఇవ్వడంతో కేసీఆర్ ఆ పాత పార్టీపై విరుచుకుపడ్డారు. ఈనెల 6న నాగర్‌కర్నూల్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో పడేస్తామంటూ మాట్లాడే వారిని బంగాళాఖాతంలో వేయాలి అని అన్నారు. రెవెన్యూ వ్యవస్థలో పెద్ద ఎత్తున సంస్కరణల కింద బీఆర్ఎస్ ప్రభుత్వం 2020లో ధరణి పోర్టల్‌ను అన్ని భూ రికార్డుల కోసం ఒక-స్టాప్ పరిష్కారంగా తీసుకువచ్చింది. అయితే భూ యజమానుల, ముఖ్యంగా రైతుల సమస్యలకు ధరణి తోడయ్యిందని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. నాగర్‌కర్నూల్‌లో జరిగిన తన బహిరంగ సభలో కేసీఆర్ ధరణిని రద్దు చేయడం ద్వారా దళారుల పాలనను, రెవెన్యూ పరిపాలనలో అవినీతిని తిరిగి తీసుకురావాలని కాంగ్రెస్ భావిస్తోందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అధినేత మాత్రం బీజేపీపై మౌనం వహించడంతో నేతలు ధరణిపై కూడా అంతే విమర్శలు చేస్తున్నారు. ధరణి పోర్టల్‌ను ఉపయోగించి కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ ప్రజలను దోచుకుంటున్నారని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి గత నెలలో అన్నారు. గత రెండేళ్లుగా తన బహిరంగ సభల్లో కేసీఆర్.. బీజేపీపైనా, ప్రధాని నరేంద్ర మోదీపైనా విమర్శల దాడి చేస్తూనే వచ్చారు. అయితే ఇప్పుడు బహిరంగ సభల్లో బీజేపీపై ఆయన మౌనం వహించడం రాజకీయ వర్గాల్లో దుమారం రేపింది. కేసీఆర్‌కు రాజకీయంగా కాంగ్రెస్ ప్రథమ ప్రత్యర్థిగా నిలిచిందని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)ని కాంగ్రెస్‌లో విలీనం చేస్తానన్న మాటను వెనక్కి తీసుకుని కేసీఆర్ కాంగ్రెస్ పార్టీకి 'ద్రోహం' చేశారని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కర్నాటక ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపగా, తెలంగాణలోనూ అదే రిపీట్ అవుతుందని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. తెలంగాణపై ఎలాంటి ప్రభావం చూపబోవని కేసీఆర్ తనయుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. కర్ణాటక ఫలితం తెలంగాణపై ఎలాంటి ప్రభావం చూపదని

## నకిలీ మహిళా కానిస్టేబుల్

**హైదరాబాద్**

హైదరాబాద్‌లో ఓ నకిలీ మహిళా కానిస్టేబుల్ తిరగడం కలకలం రేపింది. ఇన్నాళ్లు నకిలీ ఐడీ కార్డుతో చెలామణి అవుతున్న అశ్విని రెడ్డి అనే మహిళను పోలీసులు ఎట్టకేలకు గుర్తించి అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే అశ్విని ఇంటర్ వరకు చదివింది. ఆ తర్వాత జల్సాలక అలవాటు పడింది. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నట్లు ఓ నకిలీ ఐడీ కార్డును తయారుచేయించింది. ఆ తర్వాత ఆమె ముగ్గురు యువకుల్ని ప్రేమించింది. అలాగే ఆ ప్రేమించిన వారు చోరీలు చేసేలా ప్రోత్సహించింది. పోలీస్ యూనిఫాం అడ్డుపెట్టుకొని ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ టోకరా వేసింది. అలాగే అభిషేక్ అనే యువకుడ్ని ట్రాప్ చేసింది. తనను అతను పెళ్లి చేసుకోవట్లేదని ఆసిఫ్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. చివరికి అశ్విని నకిలీ కానిస్టేబుల్‌గా తిరుగుతోందన్న విషయాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు గుర్తించారు. ఆమెను అదుపులోకి తీసుకొని లంగర్‌హౌస్ పోలీసులకు అప్పగించారు.

## పవన్‌పై పేర్ని నాని సెటైర్లు

**విజయవాడ:**

చంద్రబాబును అధికారంలోకి తీసుకొచ్చేందుకే పవన్ కల్యాణ్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు మాజీ మంత్రి పేర్ని నాని. రోజుకో డైలాగ్ చెప్పి అదో వ్యూహంగా అందర్నీ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మొదటి నుంచి జనసేనను నడిపించేది చంద్రబాబు అని ఆరోపించారు. దీనిపై ఆయన చెప్పులు చూపిస్తే తాను రెండు చెప్పులు చూపిస్తానంటూ రెండు చెప్పులు తీసి చూపించారు పేర్ని నాని. కత్తిపూడి బహిరంగ సభలో పవన్ కల్యాణ్ చేసిన విమర్శపై వైసీపీ నుంచి ఘాటు రియాక్షన్ వస్తోంది. పవన్ మాట్లాడితే ప్రెస్ మీట్ పెట్టి కడిగేసే పేర్ని నాని నుంచే మొదలైంది. పవన్ కల్యాణ్ తన లారీపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు నాని. దానికి వారాహి అని అమ్మవారి పేరు పెట్టి రాజకీయాలకు వాడుకుంటున్నారని మండిపడ్డారు. వారహి అనే కంటే నారాహీ అని పెట్టుకుంటే బాగుండేదని సలహా ఇచ్చారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడిన పేర్ని నాని పవన్ కల్యాణ్ సినిమా డైలాగ్స్, సొల్లు కబుర్లు చెబుతున్నారని మండిపడ్డారు. గులాబీ జెండాను జేబులో పెట్టుకొని తిరుగుతున్నదెవరో అందరికీ తెలుసన్నారు. సినిమా రిలీజ్ టైంలో కేసీఆర్ కాళ్లు మొక్కుతారని ఆరోపించారు. హరీష్‌రావు ఏపీని తిట్టినప్పుడు ఎందుకు మాట్లాడలేదని ఏం చేస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ సీఎం అయినప్పటి నుంచి పవన్ సినిమా ఒక్కటైనా ఆగిందా అని ప్రశ్నించారు. పవన్ డ్రామాలు వేస్తే మక్కెలిరగదీస్తాం అంటు హెచ్చరించారు. పవన్ స్పీచ్‌లు రోజుకో రకంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు పేర్ని నాని. పాలకుల చొక్కా పట్టుకుంటానంటున్న పవన్ ఎన్నిసార్లు చంద్రబాబు, మోడీ చొక్కా పట్టుకున్నారాని ప్రశ్నించారు. వంతాడాలో బాబు అల్యూమినియం మైన్స్ దోపిడీ చేశారని అప్పట్లో ఆరోపించారని గుర్తు చేశారు. మరి అప్పట్లో బాబు చొక్కా పట్టుకుని నిలదీసారా అని క్వశ్చన్ చేశారు.

## ఈనెల 25 జేపీ నడ్డా తెలంగాణ పర్యటన

**హైదరాబాద్**

ఈనెల 25న బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణ పర్యటన వుంటుందని తెలంగాణ బిజెపి ఇంచార్జ్ తరుణ్ చుగ్ వెల్లడించారు. నాగర్ కర్నూల్ లో జరిగే భారీ బహిరంగ సభలో నడ్డా పాల్గొననున్నారు. అతి త్వరలో అమిత్ షా పర్యటన కూడా ఖరారు అవుతుంది. వాయిదా పడిన పర్యటనను ఖమ్మం లోనే కొనసాగించాలని నిర్ణయించామని అయన అన్నారు. బండి సంజయ్ ని మార్చేది లేదని బిజెపి జాతీయ నాయకత్వం స్పష్టత ఇచ్చింది. నేతలంతా సమిష్టిగా కలిసి ఎన్నికల సమరంగంలో ఉంటారని తరుణ్ చుగ్ పేర్కోన్నారు. పార్టీలో ముఖ్య నేతలు అందరికీ కీలకమైన బాధ్యతలు ఉంటాయి. రాష్ట్ర నాయకత్వంతో సమిష్టిగానే పనిచేస్తుంది. బిజెపి ఎదుగుదలను చూసి ఓర్వలేక సామాజిక మాధ్యమాల్లో కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. బిజెపి బీజేపీ మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయనడం అభూత కల్పన. నితీష్ నేతృత్వంలో విపక్షాల భేటీకి కాంగ్రెస్ తో పాటు కేసీఆర్ కూడా హాజరవుతున్నారు. దీనికి రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. పై స్థాయిలో అంతా కలిసి పనిచేస్తారు రాష్ట్రానికి వచ్చేసరికి విమర్శలు చేసుకుంటారు. కాంగ్రెస్ బారసాల సంస్కృతి ఇది. రాష్ట్రంలో బి ఆర్ ఎస్ కు బీ టీం గా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోంది. కొన్ని సందర్భాల్లో బీ టీంగా, కొన్నిసార్లు సి టీం లో కూడా కాంగ్రెస్ పార్టీ నే పోటీ పడుతోందని అయన అన్నారు.

## 'పది'లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు.

**నంద్యాల**



నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాల మరియు ఇంటర్ లో ఈ సంవత్సరం ఉన్నతమైన మర్క్స్ సాధించిన విద్యార్థులకు సత్కారాలు... స్థానిక గర్ల్స్ హై స్కూల్ నందు నిర్వహించిన జగన్ అన్న ఆణిముత్యాలు-2023 కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి నంద్యాల నియోజకవర్గంల పదవ తరగతి ఫలితాల్లో మొదటి ర్యాంక్ సాధించిన ంఖ మోడల్ స్కూల్ విద్యార్థిని చాకలి రాజేశ్వరి కి ఆర్థిక బహుమతి 15,000/- ,రెండవ ర్యాంక్ ఊూమ హై స్కూల్ విద్యార్థి ఓ శేషు ఫణి కి 10,000/-,మూడవ ర్యాంక్ జిఖఉూ దీబగుంట్ల విద్యార్థి గోస ప్రణయ్ కుమార్ కి 5000/- రూపాయలు అందజేశారు..



## ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చేతుల మీదుగా గ్రాండ్ గా ప్రారంభమైన 'ఏఏఏ సినిమాస్'



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హైదరాబాద్, అమీర్ పేట్ లోని 'ఏఏఏ సినిమాస్' ని గ్రాండ్ గా లాంచ్ చేశారు. ఏషియన్ సినిమాస్ భాగస్వామ్యంతో అల్లు అర్జున్ 'ఏఏఏ సినిమాస్' ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. గ్రాండ్ గా జరిగిన లాంచింగ్ ఈవెంట్ లో నిర్మాత అల్లు అరవింద్, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా తమ అభిమాన హీరో అల్లు అర్జున్ ని చూడటానికి భారీ ఎత్తున అభిమానులు తరలివచ్చారు.

సునీల్ నారంగ్ మాట్లాడుతూ..' 'ఏఏఏ సినిమాస్ కి అందరికీ స్వాగతం. ఈ కాంప్లెక్స్ మొత్తం మూడు లక్షల చదరపు అడుగులు. థర్డ్ ఫ్లోర్ లో35 వేల చదరపు అడుగులు ఫుడ్ కోర్ట్ వుంది. నాలుగో ఫ్లోర్ ఏఏఏ సినిమాస్ ఐదు స్క్రీన్ లు వున్నాయి. స్క్రీన్ నెంబర్ 2 లో ఎల్ఈడీ స్క్రీన్ వుంది. సౌత్ ఇండియాలో ఎల్ఈడీ స్క్రీన్ వున్నది ఏఏఏ సినిమాస్ లోనే. దీనికి ప్రొజక్షన్ వుండదు. చాలా క్లియర్ గా కనిపిస్తుంది. అద్భుతమైన అనుభూతి ఇస్తుంది. స్క్రీన్ 1లో హైదరాబాద్ లోనే బిగ్గర్ స్క్రీన్ వున్న మల్టీప్లెక్స్ వుంది. 64 ఫీట్ విడ్త్ వుంది. అద్భుతమైన సౌండ్ క్యాలిటీ వుంటుంది. లాబీని చాలా లావిష్ గా డిజైన్ చేశారు. ప్రేక్షకులకు ఇది ఒక మంచి అనుభూతిని ఇస్తుందని భావిస్తున్నాను" అన్నారు

అల్లు అరవింద్ మాట్లాడుతూ.. ఏఏఏ సినిమాస్ ని వరల్డ్ క్లాస్ ఫీచర్స్ నిర్మించడం జరిగింది. సునీల్ నారంగ్ వాళ్ళు అధునాతన టెక్నాలజీతో దీనిని రూపొందించారు. సౌత్ ఇండియాలో ఎల్ఈడీ స్క్రీన్ ఏఏఏ సినిమాస్ లో వుండటం విశేషం. సునీల్ నారంగ్ టీమ్ వర్క్ తో ఏఏఏ సినిమాస్ ని చాలా గ్రాండ్ గా ఏర్పాటు చేశారు. ప్రేక్షకులకు ఇది గొప్ప అనుభూతిని ఇస్తుంది" అన్నారు.

## సామజవరగమన నుంచి హమ్‌సఫర్ పాట విడుదల



హీరో శ్రీవిష్ణు 'సామజవరగమన' తో హిలేరియస్ ఎంటర్ టైన్మెంట్ అందించడానికి సిద్ధంగా వున్నారు. వివాహ భోజనంబు ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో హాస్య మూవీస్ బ్యానర్‌పై ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి రాజేష్ దండా నిర్మిస్తున్న ఈ చిత్రం టీజర్, ఇతర ప్రమోషనల్ స్టఫ్ స్ట్రాంగ్ బజ్ ని క్రియేట్ చేసి క్యూరియాసిటీ పెంచాయి. అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్న ఈ చిత్రంలో శ్రీ విష్ణు సరసన రెబా మోనికా జాన్ కథానాయికగా నటిస్తోంది.

తాజాగా ఈ చిత్రం నుంచి హమ్‌సఫర్ అనే పాటని విడుదల చేశారు మేకర్స్. గోపీ సుందర్ ఈ పాటని క్యాచి అండ్ లైవ్లీ మెలోడిగా కంపోజ్ చేశారు. శక్తి శ్రీ గోపాలన్ పాడిన ఈ పాటకు కృష్ణకాంత్ అందించిన సాహిత్యం ఆకట్టుకుంది. 'ఇతడే నా హమ్‌సఫర్' అంటూ కథానాయిక తన మనసులోని భావాలని తెలిపే తీరుని చాలా బ్యూటిఫుల్ గా ప్రజెంట్ చేశారు.

ఈ చిత్రానికి భాను బోగవరపు కథను అందించగా, నందు సవిరిగాన సంభాషణలు రాశారు. దర్శకుడు రామ్ అబ్బరాజు స్వయంగా ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే రాశారు. ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణుల బృందం ఈ చిత్రానికి పని చేస్తున్నారు. రామ్‌రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడిటర్, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్.జూన్ 29న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

తారాగణం: శ్రీ విష్ణు, రెబా మోనికా జాన్, నరేష్, సుదర్శన్, శ్రీకాంత్ అయ్యంగార్, వెన్నెల కిషోర్, రఘు బాబు, రాజీవ్ కనకాల, దేవి ప్రసాద్, ప్రియ తదితరులు.

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi , e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950